www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169

Published from: Karimnagar, Rangareddy, Hyderabad Circulated to: Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
కరీంనగర్ | సంపుటి 03 | సంచిక: 288 | ఆదివారం | 14 జూన్, 2026

• నైరుతి ఎఫెక్ట్..

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

## గంటకు 70-90 కి.మీ. వేగంతో గాలులు

• సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు రెడ్ అలర్ట్
• మరో పది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రజలు • అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ హెచ్చరిక




**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారడంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. శనివారం రాత్రి నుంచి పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తాజా వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్లగొండ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల తరువాయి 2లో



## హైదరాబాద్‌లో కుండపోత

• పలు ప్రాంతాల్లో భారీ వర్షం.. జలమయమైన రోడ్లు
• చెరువును తలపిస్తున్న శంషాబాద్ ప్రధాన రహదారి
• ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
• అన్ని శాఖలను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్

02

## విమాన సర్వీసులకు అంతరాయం

• శంషాబాద్‌లో ప్రతికూల వాతావరణంతో దారి మళ్లింపు
• ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

02

# డీఎస్పీ.. ఎస్పీ ఎక్కడా?

## కార్యక్రమానికి ఎందుకు రాలేదు?

• నేనేమైనా సాధారణ కార్యకర్తనా?
• కేటీఆర్‌పై ప్రేమ ఉంటే బీఆర్ఎస్‌లో చేరి ఆయన వెంటే తిరగమను
• రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్
• గైర్హాజరుపై ప్రొటోకాల్ వివాదం.. రాజకీయ, అధికార వర్గాల్లో విస్తృత చర్చ





**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే కార్యక్రమానికి హాజరుకాకపోవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో ప్రధానమంత్రి పాలనకు 12ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన బడి–మన బాధ్యత' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ హాజరు కాకపోవడంతో అక్కడ ప్రొటోకాల్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్ర మంత్రికి సిరిసిల్ల డీఎస్పీ కే. నాగేంద్రచారి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎందుకు కార్యక్ర మానికి రాలేదని బండి సంజయ్ డీఎస్పీని ప్రశ్నించారు. నేనేమైనా సాధారణ కార్యకర్తను అనుకుంటున్నారా? అంటూ అసహనం వ్యక్తం చేసిన తరువాయి 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

• మంత్రి తుమ్మల నివాసానికి సిట్
• అధికారికంగా వాంగ్మూలం నమోదు
• పలు అంశాలపై సమాచారం సేకరించిన దర్యాప్తు బృందం

02



రెండ్రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఫ్రాన్స్, స్లోవేకియా పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఇరుదేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరై వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇదిలాఉంటే 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండడం ఇదే మొదటిసారి. – న్యూఢిల్లీ

## కూల్చినా మళ్లీ కడుతున్రు!

• ఫిల్మ్‌నగర్ ప్రభుత్వ భూముల్లో మళ్లీ అక్రమ నిర్మాణాలు
• గతంలో కూల్చివేసిన స్థలాల్లోనే తిరిగి నిర్మాణాలు
• మామూలుగా తీసుకుంటున్న రెవెన్యూ యంత్రాంగం
• అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం
• ప్రజా ఆస్తుల పరిరక్షణలో పూర్తిగా విఫలమంటూ విమర్శలు

03

## బొగ్గు మాయంపై విచారణ జరిపించండి

• సింగరేణిలో అవకతవకల వార్తలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన
• ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ

02

# నిందితుడిని ఉరి తీయాలి

## కేసు వాపసు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలే ఒత్తిడి తేవడం బాధాకరం



## నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాల్సిందే

• జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ల నివేదికలు వెలుగులోకి తీసుకురావాలి
• టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

02

• రాష్ట్రంలో మైనర్లపై రోజుకు ఐదు దారుణాలు
• హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి
• బాధిత కుటుంబానికి ఇల్లు, నెలకు రూ.50 వేల పెన్షన్ కల్పించాలి
• తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్
• నిమ్స్‌లో ఖమ్మం అత్యాచార బాధితురాలికి పరామర్శ

**ప్రజానావ, హైదరాబాద్:** ఖమ్మం జిల్లాలో 12ఏళ్ల బాలికపై జరిగిన అత్యాచారయత్నం కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అత్యంత అమానుషంగా జరిగిన ఈ ఘటనలో బాధిత బాలిక జీవితాంతం నడవలేని పరిస్థితికి చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను శనివారం పరామర్శించిన కవిత, ఆమె ఆరోగ్య పరిస్థితి, తరువాయి 2లో



• రైతుబంధును బలహీనపరిచి 'రాహుల్ బంధు'గా మార్చింది
• కరెంటు కోతలు, ఎరువుల కొరత, కొనుగోలు సంక్షోభాలతో పాత పరిస్థితులు పునరావృతమయ్యాయి
• ప్రజలు, కార్యకర్తలే బీఆర్ఎస్‌కు అసలైన బలం
• బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# ఫస్ట్ హాఫ్ ప్లాఫ్!

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది

**ప్రజానావ, సిరిసిల్ల:** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఆ ప్రభుత్వం తొలి అంకమే పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో నిర్వహించిన డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సినిమా తొలి భాగం విఫలమైతే రెండో భాగంపై ఆశలు ఉండనట్లే, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు కూడా అలాంటిదేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని, ఎరువుల కోసం మళ్లీ రైతులు దుకాణాల వద్ద క్యూల్లో నిలబడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలుకు సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, రాహుల్ గాంధీకి మాత్రం సంచుల కొద్దీ డబ్బులు వెళ్తున్నాయని విమర్శించారు. రైతుబంధును బలహీనపరిచి 'రాహుల్ బంధు'ను ప్రారంభించారని, తరువాయి 2లో

# హైదరాబాద్‌లో కుండపోత

- పలు ప్రాంతాల్లో భారీ వర్షం.. జలమయమైన రోడ్లు
- చెరువును తలపిస్తున్న శంషాబాద్ ప్రధాన రహదారి
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
- అన్ని శాఖలను అప్రమత్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్

ప్రజానావ, హైదరాబాద్:

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, మూసాపేట్ తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో రోడ్లపై నీరు నిలిచింది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపించింది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ఆధారంగా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అత్యవసర బృందాలను మోహరించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ,




వాటర్ బోర్డు సహా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### విమాన సర్వీసులకు అంతరాయం

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంపై పడింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా శనివారం పలు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, కొన్ని సర్వీసులను ఇతర విమానాశ్రయాలకు మళ్లించారు. ముంబయి, ఢిల్లీ, వారణాసి, బెంగళూరు, సింగపూర్ నుంచి హైదరాబాద్‌కు చేరుకోవాల్సిన విమానాలు వాతావరణ పరిస్థితుల ప్రభావానికి గురయ్యాయి.

శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో కొన్ని విమానాలకు తాత్కాలికంగా అనుమతి నిరాకరించినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఆయా విమానాలను ప్రత్యామ్నాయ విమానాశ్రయాలకు మళ్లించగా, మరికొన్ని సర్వీసులు ఆలస్యంగా నడిచాయి. విమానాల మళ్లింపు, ఆలస్యాల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాతే కార్యకలాపాలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడే అవకాశముందని విమానాశ్రయ వర్గాలు పేర్కొన్నాయి.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆవర్తనం, తెలంగాణ మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారాయని నిపుణులు తెలిపారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో కొన్ని ప్రాంతాల్లో స్వల్ప వ్యవధిలోనే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### అత్యవసరమైతేనే బయటకు..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జీహెచ్ఎంసీ, విపత్తు నిర్వహణ శాఖలు అప్రమత్తమయ్యాయి. అత్యవసర పరిస్థితులు మినహా బయటకు వెళ్లకుండా ఉండాలని, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో నిలబడవద్దని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## డీఎస్పీ.. ఎస్పీ ఎక్కడా?

(మొదటిపేజీ తరువాయి)

ఆయన, బీజేపీపై ఎస్పీకి ఎందుకంత వ్యతిరేకత ఉందని ప్రశ్నించారు. కేటీఆర్‌పై అంత అభిమా నం ఉంటే బీఆర్ఎస్ పార్టీలో చేరి.. ఆయన వెంటే తిరగాలని, ఈ విషయం ఎస్పీకి చెప్పాలని డీఎస్పీ కి సూచించారు. కేంద్ర మంత్రిగా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తి పర్యటనకు జిల్లా ఎస్పీ హాజరుకాకపోవడం రాజకీయంగా చర్చకు దారితీసింది. ఈ అంశంపై బండి సంజయ్ బహిరంగంగా అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రొటోకాల్ వ్యవహారం వివాదాస్పదంగా మారిం ది. జిల్లా కేంద్రంలో ఈ ఘటన ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారగా, ఎస్పీ గైర్హాజరుపై రాజకీయ, అధికార వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

- మంత్రి తుమ్మల నివాసానికి సిట్

**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు దర్యాప్తులో తేలడంతో, ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు సిట్ అధికారులు ఆయనను కలిసి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసినట్లు తెలిసింది. ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకుంది. గత ఎన్నికల సమయంలో మంత్రి ఉపయోగించిన ఫోన్ నంబర్‌ను చూపించిన అధికారులు, ఆ సమయంలో ఆయన ఎవరెవరితో మాట్లాడారు, ఎలాంటి నిఘా ఎదుర్కొన్నారు వంటి అంశాలపై సమాచారం సేకరించినట్లు సమాచారం. అక్రమంగా ట్యాపింగ్‌కు గురైన ఫోన్ నంబర్ల జాబితాలో తుమ్మల నాగేశ్వరరావు నంబర్ కూడా ఉన్నట్లు గుర్తించడంతో ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులుగా ఉన్న రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల వాంగ్మూలాలను సిట్ అధికారులు ఇప్పటికే దశలవారీగా నమోదు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్మెంట్‌ను రికార్డ్ చేశారు. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. ఈ నెలాఖరు నాటికి విచారణను పూర్తి చేసి, కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయడానికి సిట్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మరికొంతమంది కీలక రాజకీయ నేతల వాంగ్మూలాలను కూడా రాబోయే రోజుల్లో నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# నిందితుడిని ఉరి తీయాలి

(మొదటిపేజీ తరువాయి)

అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితురాలి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత, నిందితుడిపై కఠినమైన చట్టాలు ప్రయోగించి వీలైనంత త్వరగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శిక్ష అమలులో జాప్యం జరిగితే నేరస్తుల్లో భయం తగ్గిపోతుందని అన్నారు. ఈ కేసులో ప్రభుత్వ పెద్దలే బాధిత కుటుంబంపై కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు రావడం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా బాధితురాలికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. బాలికపై జరిగిన దారుణ ఘటనతో ఆమె తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని కవిత తెలిపారు. కళ్ల ముందే ఆడుకున్న తమ కుమార్తె ఒక్కసారిగా మంచానికే పరిమితమయ్యే పరిస్థితి రావడం వారిని కలచివేస్తోందన్నారు. బాధితురాలి తల్లి కూడా నిందితుడికి ఉరిశిక్ష విధించాలని కోరుతున్నారని చెప్పారు. బాలికను ఇకపై పసిబిడ్డలా చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తల్లిదండ్రులు ఇద్దరూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న నేపథ్యంలో కుటుంబంపై భారీ ఆర్థిక భారం పడిందన్నారు.

### మానవీయ కోణంలో స్పందించాలి

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని కవిత కోరారు. కుటుంబానికి ఇల్లు కేటాయించడంతో పాటు ప్రతి నెల రూ.50 వేల పెన్షన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలకు భద్రత కరవైందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లపై రోజుకు ఐదు అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. హోంమంత్రిగానూ బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే పరిస్థితిని సమీక్షించి మహిళలు, బాలికల భద్రతకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళలపై, మైనర్లపై జరుగుతున్న నేరాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాల్సిందే

**ప్రజానావ, హైదరాబాద్:** సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటన బాధితులకు ఇప్పటికైనా న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో నేరెళ్ల బాధితులు ఆమెను కలిసి తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, మానేరు నది నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై అప్పటి ప్రభుత్వం, పోలీసులు అమానుషంగా వ్యవహరించారని వివరించారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు వచ్చి పరామర్శించినప్పటికీ ఇప్పటివరకు తమకు న్యాయం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలను విన్న కల్వకుంట్ల కవిత స్పందిస్తూ, నేరెళ్ల ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ నిర్వహించిన విచారణల నివేదికలు ప్రజల ముందుకు వచ్చేలా తాము ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఈ నివేదికలు వెలుగులోకి వస్తే బాధితులకు జరిగిన అన్యాయం బయటపడటంతో పాటు న్యాయపరమైన చర్యలకు మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు.



### రాజకీయ అవసరాలకే..

నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకున్నాయని, అయితే వారికి న్యాయం చేయడంలో మాత్రం విఫలమయ్యాయని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా బాధితులకు న్యాయం జరగకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. నేరెళ్ల కేసు విషయంలో అడ్వొకేట్ జనరల్ ప్రత్యేక చొరవ తీసుకుని బాధితుల తరఫున బలమైన వాదనలు వినిపించాలని, దోషులకు శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నేరెళ్ల బాధితులు కోల హరీశ్, పెంట బానయ్య, వారి కుటుంబ సభ్యులతో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# ఫస్ట్ హాఫ్ ప్లాఫ్!

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టేశారని, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని, వాటిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### మాటలు ఎక్కువ.. పనులు తక్కువ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వైఖరిపై కూడా కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మాటలు ఎక్కువ, పనులు తక్కువ అనే పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. మీనాక్షి నటరాజన్‌కు అవమానం జరిగేలా వ్యవహరించిన వ్యక్తి రేవంత్‌రెడ్డేనని ఆరోపించారు. ప్రజలు పాలు ఇచ్చే బర్రెను వదిలి, తన్నే దున్నపోతును ఎన్నుకున్నట్టుగా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారని వ్యాఖ్యానించారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆరేనని, రాష్ట్రానికి మళ్లీ కేసీఆర్ నాయకత్వమే అవసరమని స్పష్టం చేశారు. అనేక ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ పార్టీని ప్రారంభించి విజయపథంలో నడిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో లక్షలాది పెళ్లిళ్లు, మెడికల్ కళాశాలలు, గురుకులాలు, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటిందని, అధికారం లేకున్నా ప్రజల ఆదరణ ఏమాత్రం తగ్గలేదని తెలిపారు.

### సిరిసిల్లతో విడదీయరాని అనుబంధం

తనకు జన్మనిచ్చింది శోభమ్మ అయితే, రాజకీయంగా పునర్జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలేనని కేటీఆర్ భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని, సిరిసిల్ల అభివృద్ధే తన జీవిత లక్ష్యమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో సిరిసిల్లను జిల్లాగా మార్చి రూపురేఖలు మార్చామని తెలిపారు. బతుకమ్మ చీరల పథకం వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం అర్థం చేసుకోలేకపోయిందన్నారు. మళ్లీ అధికారం చేపట్టిన తర్వాత ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా లక్షలాది మంది కార్యకర్తలు పార్టీ వెంటే నిలబడటం బీఆర్ఎస్‌కు ఉన్న అసలైన బలమని పేర్కొన్నారు.

### సభ్యత్వ నమోదును విజయవంతం కావాలి

'మన బలం – మన బలగం' కార్యక్రమంలో భాగంగా డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో మెజారిటీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల 25వ తేదీ తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని సందర్శించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గులాబీ జెండా మళ్లీ ఎగరడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.




## బొగ్గు మాయంపై విచారణ జరిపించండి

**ప్రజానావ, హైదరాబాద్:** సింగరేణిలో బొగ్గు మాయమైందన్న వార్తలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి నుంచి సుమారు 40లక్షల టన్నుల బొగ్గు అదృశ్యమైందని, దాని విలువ దాదాపు రూ.1,600 కోట్లకు చేరుకుంటుందని మీడియాలో వెలువడిన కథనాలను ఆయన ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే సంస్థలో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రూ.51,500 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో సంస్థపై ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని కిషన్‌రెడ్డి లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలో అమలవుతున్న భద్రతా వ్యవస్థలు, అంతర్గత నియంత్రణ విధానాల పనితీరును సమీక్షించి, అవసరమైన సంస్కరణలు చేపట్టాలని సూచించారు. సింగరేణి సంస్థ సామర్థ్యం, పారదర్శకత, విశ్వసనీయత మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 40వేల మందికి పైగా కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమంతో పాటు సంస్థ భవిష్యత్తును పరిరక్షించడం అందరి బాధ్యత అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తన లేఖలో స్పష్టం చేశారు.

## తదుపరి ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్

- 30న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను తదుపరి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, అదే రోజు మధ్యాహ్నం నుంచి ధీరజ్ సేథ్ కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాలపాటు వివిధ హోదాల్లో సేవలందించిన ఆయన, దక్షిణ కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు నాయకత్వం వహించడంతో పాటు ఆర్మీ ప్రధాన కార్యాలయంలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా పతకం, ఉత్తమ్ యుద్ధ సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం సహా పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

## రేపటి నుంచి స్కూళ్ల పునఃప్రారంభం

- బస్సుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన
- వాహనాల ఫిట్‌నెస్‌పై రవాణా శాఖ మార్గదర్శకాలు జారీ
- రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యాసంస్థల బస్సులు

**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రంలో సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో విద్యార్థుల రవాణా భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల వాహనాలకు




ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి అని రవాణాశాఖ స్పష్టం చేసింది. ఫిట్‌నెస్ లేకుండా, సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకుని నడిపే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు. విద్యాసంస్థల బస్సులకు పర్మిట్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేదా ఓవర్‌లోడ్‌తో వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25,987 విద్యాసంస్థల బస్సులు ఉండగా, వాటిలో 22,158 బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాయని, మిగిలిన 3,829 బస్సులు వెంటనే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నంబర్, చిరునామా స్పష్టంగా కనిపించేలా ఉండాలని, వాహనాలు పూర్తిస్థాయిలో సురక్షితంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు. డ్రైవర్ల వయస్సు 60 ఏళ్లకు మించరాదని, ప్రతి మూడు నెలలకు ఒకసారి షుగర్, బీపీ, గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి బస్సులో అటెండర్‌తో పాటు ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలల వద్ద పార్కింగ్ సదుపాయం, స్కూల్ జోన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, భద్రతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రవాణాశాఖ హెచ్చరించింది. ప్రమాదాలు జరగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.



# ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

- గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణం
- మంత్రులతో కలసి శంకుస్థాపన చేసిన భట్టి

**ప్రజానావ, మంచిర్యాల :** వలం దైవభక్తి కోసమే కాకుండా, సమాజంలో మార్పు కోసం విద్యకు , రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లాలోని ప్రసిద్ధ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారంతా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడు తూ.. విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నత మైన మార్పులు తీసుకురావచ్చని తాము గట్టిగా నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో రేవంత్ రెడ్డి చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి గూడెం ఆలయ అభివృ ద్ధికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచే శారు. ఆ మాట ఇచ్చిన వలం 37 రోజుల్లోనే నిధు లు మంజూరు చేసి, ఈ రోజు భూమి పూజ చేసు కోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఆలయా న్ని రూ. 70 కోట్లతో అద్భుతంగా అభివృద్ధి చేయ బోతున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు తమ ప్రభు త్వం ఇప్పటివరకు రూ. 2,216 కోట్లతో వివిధ దేవాలయాలను అభివృద్ధి చేసిందని భట్టి విక్రమా ర్క వెల్లడించారు. ఇందులో భాగంగానే ఇటీవల సరస్వతీ పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, అలాగే రాబోయే గోదావరి పుష్కరాల కోసం డా రూ. 802 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒకవైపు దైవభక్తి కోసం నిధులు ఇస్తూనే, మరోవైపు అన్నదాతలను ఆదుకునేం దుకు రూ. 74 కోట్ల వ్యయంతో 'గూడెం లిఫ్ట్ ఇరిగేషన్' పనులను డా చేపడుతున్నామని, దీనివల్ల స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# కూల్చినా మళ్లీ కడుతున్రు!

- ఫిల్మ్‌నగర్ ప్రభుత్వ భూముల్లో మళ్లీ అక్రమ నిర్మాణాలు
- గతంలో కూల్చివేసిన స్థలాల్లోనే తిరిగి ఇళ్ల నిర్మాణాలు
- మామూలుగా తీకుంటున్న రెవెన్యూ యంత్రాంగం
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం
- ప్రజా ఆస్తుల పరిరక్షణలో పూర్తిగా విఫలమంటూ విమర్శలు
- ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**ప్రజానావ, ఖైరతాబాద్:** ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఫిల్మ్‌నగర్ పద్మాలయ అంబేద్కర్ నగర్‌లో ప్రభుత్వ భూముల ఆక్రమణలు మరోసారి వివాదాస్పదంగా మారాయి. గతంలో రెవెన్యూ అధికారులు స్వయంగా కూల్చివేసిన అక్రమ నిర్మాణాల స్థలాల్లోనే మళ్లీ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కావడం అధికారుల పనితీరుపై తీవ్ర అనుమానా లకు తావిస్తోంది. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ స్థానికులు మండిపడుతున్నారు. బస్తీలోని ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలో గతంలో ఆక్రమణలను గుర్తించి రెవెన్యూ అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. అయితే అదే ప్రాంతంలో మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపడు తుండటంపై అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకసారి కూల్చి వేసిన స్థలాల్లో తిరిగి నిర్మాణాలు వెలుస్తున్నప్పటికీ వాటిని అడ్డుకునే ప్రయత్నం కూడా కనిపించకపో వడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిం దని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణా లు ప్రారంభ దశలోనే అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా మౌనం పాటిస్తోందని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఆక్రమణదారులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేసే ప్రయత్నాలను కొనసాగిస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన అధికారులు కళ్లెదుటే ఆక్ర మణలు జరుగుతున్నా చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని విమర్శిస్తున్నారు.

**పర్యవేక్షణ ఎక్కడ?**

"ఒకసారి కూల్చివేసిన నిర్మాణాలు అదే ప్రాంతం లో మళ్లీ వెలుస్తుంటే సంబంధిత శాఖల పర్యవేక్షణ ఎక్కడ ఉంది? కూల్చివేతల తర్వాత భూములను రక్షించేందుకు ఏ చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వ భూములపై మళ్లీ నిర్మాణాలు జరుగుతున్నా ఎందుకు అడ్డుకోవడం లేదు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రెవెన్యూ శాఖ ఘోరంగా విఫలమైం దని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. కూల్చివేతలు చేసి ప్రచారం పొందడమే తప్ప, ఆ భూములను రక్షించేందుకు ఎలాంటి శాశ్వత చర్యలు చేపట్టలే దని విమర్శిస్తున్నారు. ఫలితంగా అదే ప్రాంతంలో మళ్లీ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికా రులు, సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూములపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా రు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజా ఆస్తులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలని స్పష్టం చేస్తున్నారు.

# వీబీజీ రాంజీ స్కీంపై ప్రభుత్వ నిరసన

- కేంద్రానికి లేఖ రాస్తామన్న మంత్రి సీతక్క
- పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన మంత్రి



**ప్రజానావ, హైదరాబాద్ :** కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ ంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటి అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి , జాయింట్ కమిషనర్ నరసింహులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కశనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హమీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు ంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫిషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంబిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై బినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు టాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హమీ ద్వారా చేపడుతామని తెలిపారు. పంట సీజన్‌లో ఉపాధికి 60 రోజుల బ్రేక్ ఇస్తే.. మొక్కలు నాడటం ఆగిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు. అది ందప్రభుత్వం తీసుకువచ్చిన గ్రీన్ ఇండియా క్యాంపెయిన్‌కు విరుద్ధమని అన్నారు. ఆదివాసీ, కొండ ప్రాంతాల్లో పంట సీజన్ 60 రోజులు డా ఉండదని చెప్పారు. ఒకసారి పనులు మొదలు పెట్టాకా.. 60 రోజుల బ్రేక్ ఇవ్వడం సాధ్యం కాదని వివరించారు. ప్రస్తుత ఉపాధి హామీ విధానం నుంచి నూతన విధానంలోకి ఒక్కసారిగా మారడం కష్టమని చెప్పారు. అందు ఆయా రాష్ట్రాలకు కాస్త వెసులుబాటు ఇచ్చేలా నూతన చట్ట అమలును వాయిదా వేయాలని సూచించారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో వీబీజీ రాంజీని అమలు చేయాల్సి వస్తే.. ఉపాధి లీలకు ఏలాంటి నష్టం లేకుండా తాము చూస్తామ ని అన్నారు. అందుకనుగుణంగా జరిగే నష్టాన్ని రాష్ట్రం తరుపున భర్తీ చేసేందుకు ముసాయిదా రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బినెట్‌లో చర్చించిన తర్వాత నూతనపథకం అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రిమ్మగూడెంలో 'ఇందిరమ్మ' వెలుగులు

- పైలట్ ప్రాజెక్టులో తొలి విడతగా 69 ఇళ్ల ప్రారంభం
- సొంతింటి కల నెరవేరడంతో ఆదివాసీ కుటుంబాల్లో ఆనందోత్సాహం

**ప్రజానావ, సిరికొండ:** ఒకప్పుడు మౌలిక వసతుల కొరతతో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగించిన ఆదివాసీ కుటుంబాల గూడెం.. ఇప్పుడు పక్కా ఇళ్లతో కొత్త రూపు సంతరించుకుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టు ద్వారా సిరికొండ మండలం రిమ్మ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. శనివారం రాష్ట్ర ఎక్సైజ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి గ్రామంలో నిర్మించిన 69 ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా గూడెంలో పండుగ వాతావరణం నెలకొం ది. మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులైన కవిత, తొడసం సుదర్శన్, సీతాబాయి కుటుంబాల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాలుగా పూరి పాకలు, తాత్కాలిక నివాసాల్లో జీవించిన తమకు పక్కా ఇళ్లు లభించడం జీవితకాల కల సాకారమైనట్టేనని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.


**విద్యాభివృద్ధికి గ్రంథాలయ భవనం**

ఇళ్ల నిర్మాణంతో పాటు గ్రామ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిజిటల్ లైబ్రరీ/గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.10 లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు. గ్రామీణ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.



**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**

మారుమూల ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతు ల కల్పన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. రిమ్మ గ్రామానికి త్వ రలో బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని, తాగు నీరు, విద్యుత్ వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేస్తామని, సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక సర్పంచ్ పెందుర్ జంగుబాయి, గ్రామ పటేల్ శంకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రాజన్నకు రూ.38.38 కోట్లు ఆదాయం

- హుండీ, కోడె మొక్కు, నిత్య కల్యాణాల ద్వారా భారీగా రాబడి
- నాలుగు నెలల్లో భారీగా సమకూరిన ఆదాయం

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానానికి గత నాలుగు నెలల కాలంలో రూ.38.38 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏప్రిల్ 30 వరకు భక్తులు సమర్పించిన కానుకలు, ఆర్జిత సేవల టికెట్ల విక్రయం, ప్రసాదాల విక్రయం, వసతి గదుల అద్దె, లీజులు, దర్శన టికెట్ల ద్వారా ఈ ఆదాయం లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.8.95 కోట్లు, కోడె మొక్కు టికెట్ల ద్వారా రూ.7.83 కోట్లు, నిత్య కల్యాణం టికెట్ల విక్రయం ద్వారా రూ.5.76 కోట్లు, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.5.36 కోట్లు ఆదాయం సమకూరింది. అదేవిధంగా లీజుల ద్వారా రూ.6.22 కోట్లు, వసతి గదుల అద్దె ద్వారా రూ.1.03 కోట్లు, ప్రత్యేక దర్శన టికెట్ల ద్వారా రూ.97 లక్షలు, పూజలు తదితర సేవల ద్వారా రూ.2.26 కోట్ల ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# మహిళా పైలట్‌కు వేధింపులు.. కేసు నమోదు

**ప్రజానావ, హైదరాబాద్ :** హైదరాబాద్ సనత్ నగర్‌లో ఓ మహిళా పైలట్‌కు వేధింపుల ఘటన కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కల్ట్ జిమ్ ఫిట్‌నెస్ మేనేజర్ సంతోష్‌గౌడ్‌పై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. జిమ్ ట్రైనింగ్ పేరుతో తనను లోబర్చుకునేందుకు ప్రయత్నించాడని, ఒప్పుకోకపోవడంతో ఇన్‌స్టాలో అసభ్య మెసేజ్‌లు పెట్టారని మహిళా పైలట్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మేనేజర్ సంతోష్‌గౌడ్‌కు అతని గర్ల్ ఫ్రెండ్ రజనీ సహకరించిందని పోలీసులకు తెలిపారు.

# జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

**అక్రమంగా వచ్చినట్లు గుర్తింపు**

**ప్రజానావ, హైదరాబాద్ :** హైదరాబాద్ జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్ట్ చేశారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించినట్లు పోలీసులు నిర్ధారించారు. గాజులరామారం హెచ్‌ఏఎల్ కాలనీలో అద్దె ఇంట్లో బంగ్లా జాతీయులు నివాసం ఉంటున్నారు. పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి ఇళ్లలో సోదాలు నిర్వహించగా.. చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేవని గుర్తించారు. ఇతర డాక్యుమెంట్లు లేకుండానే భారత్‌లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. దేశంలోని పలు ప్రాంతాల్లోనూ బంగ్లాదే శీయులు చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం ఉంది. కుత్బుల్లా పూర్ డీసీపీ ఆదేశాల మేరకు వీరిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగానే జీడిమెట్లలో ఏడుగురు బంగ్లాదేశీయులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారిని మెదక్ జిల్లా జోగిపేట డిపోర్టేషన్ సెంటర్‌కు తరలించారు. వీరిందరినీ తిరిగి వారి దేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీజేపీ కుట్రలకు మీనాక్షి బలి

- రాజ్యసభలో బలం పెంచుకోవడానికే బీజేపీ ప్రయత్నాలు
- ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శ



**ప్రజానావ, హైదరాబాద్:** బీజేపీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మీనాక్షి నటరాజన్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం బలి చేశారని ఆరోపించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ, మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు నమోదు కాలేదని, కేవలం నోటీసు మాత్రమే జారీ అయిందని స్పష్టం చేశారు. రాజ్యసభలో తమ బలాన్ని పెంచు కోవడమే లక్ష్యంగా బీజేపీ రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరో పించారు. గాంధేయవాది, నిజాయతీకి ప్రతీకగా పేరొందిన మీనాక్షి నటరాజన్ ను ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా లక్ష్యంగా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రధానమంత్రి కార్యాలయం జోక్యం చేసుకుని పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు. బీజేపీ ఫాసిస్టు ధోరణులు స్పష్టంగా బయటపడుతున్నాయని, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ రాజకీయ ప్రత్యర్థులపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజకీయాల్లో విభేదాలు సహజమేనని, అయితే వాటిని కుట్రలకు వేదికగా మార్చడం సమంజసం కాదని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో కొందరు బీజేపీ నేతలు కూడా ఆమెకు సానుభూతి వ్యక్తం చేసినట్లు తెలిసిందన్నారు. ఓట్ల చోరీ అనంతరం ఇప్పుడు సీట్ల చోరీకి కూడా పాల్పడుతున్నారని విమర్శిస్తూ, ప్రధానమంత్రి స్థాయిలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం బాధాకరమని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# తెలంగాణ పోలీసులకు జాతీయ గుర్తింపు

- అత్యుత్తమ ధ్రువీకరణ సేవలకు 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు'
- జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ సీవీ ఆనంద్‌కు పురస్కారం ప్రదానం

**ప్రజానావ, హైదరాబాద్:** పాస్‌పోర్ట్ ధ్రువీకరణ సేవల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీసు శాఖకు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు లభించింది. 2025–26 సంవత్సరానికి గాను దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలు అందించిన విభాగంగా తెలంగాణ పోలీసు శాఖను ఎంపిక చేస్తూ 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు'ను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు అవార్డు ను స్వీకరించాల్సిందిగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ చేతుల మీదు గా ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు.

# మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు

**షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీస్**

**ప్రజానావ, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై ఏఐసీసీ సీరియస్‌గా స్పందించింది. మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చిన ఆడియో క్లిప్ వైరల్ కావడంతో పార్టీ హై కమాండ్ చర్యలకు దిగింది. ఈ వైరల్ అయిన ఆడియోలో షబ్బీర్ అలీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ పెద్దలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ షబ్బీర్ అలీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంపై వివరణ ఇవ్వాలని హుకుం జారీ చేసింది. పార్టీ అంతర్గత వ్యవహారాలను పబ్లిక్‌లో చర్చకు తీసుకురావడంపై డా ఏఐసీసీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు.. కామారెడ్డి కాంగ్రెస్‌లో వర్గపోరు మరిం త ముదురుతున్నట్లు తెలుస్తోంది. షబ్బీర్ అలీ వర్గం, చంద్రశేఖర్ రెడ్డి వర్గం మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. అదే సమయంలో సొంత పార్టీ నేతలపై విమర్శలు, దుష్ప్రచారం జరుగుతోందని ఆరోపిస్తూ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ పరిణామాలతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
9948433277, 9014966169



# ఎల్‌నినో కార్యాచరణ ఏదీ?

సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్‌లో చల్లటి వాతావరణంతో పాటు నికరంగా వర్షాల పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలల వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతల పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాల ఉంటాయి. క్లౌడ్ బరస్టుల ఉంటాయి. దీని వల్ల విపత్తల వచ్చే ప్రమాదం ఉంది. వర్షాల తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందుల తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటల పండవు. ఆదాయం లేక రైతుల, రైతు లీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాల, ప్రజల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఎల్‌నినో హెచ్చరికల నేపథ్యంలో పాలకుల అప్రమత్తం కావాల్సి ఉంది. ముఖ్యంగా సాగు, తాగునీరుతో పాటు, వ్యవసాయ విధానంపై ప్రణాళికల ఇప్పటి సిద్ధం కావాల్సి ఉండగా అలాంటిదేమీ కనిపించడం లేదు. ఇప్పుడు దీని ప్రభావంతో భారతదేశానికి కరువు కాలం కమ్ముకొస్తుంది. దీనిపై ప్రజలను రైతులను అప్రమత్తం చేయడంతో పాటు, కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంది. నైరుతి రుతు పవనాల రాకతో వర్షాల పడతాయి.. వ్యవసాయం బాగుంటుందని ఆశిస్తున్న రైతులకు ఇది అశనిపాతం లాంటిదే. ఎల్‌నినో వచ్చేసిందని.. ఈ రుతు పవనాల సమయంలో అది మరింత బలపడుతుందని భాతర వాతావరణ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇదే సమయంలో ఎల్ నినో ప్రారంభం అయినట్లు జపాన్ వాతావరణ సంస్థ జూన్ 11వ తేదీన అధికారికంగా ప్రకటించటం విశేషం. పసిఫిక్ సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల పెరగటాన్ని ఎల్ నినో అంటారు. సముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రత సహజంగా 3.4 డిగ్రీలగా ఉంటుంది. ఇప్పుడు అది పాయింట్ 5 శాతం పెరిగింది. అంటే సముద్రం నీరు ఉండాల్సిన వేడి కంటే అధిక వేడిగా ఉన్నాయి. దీన్ని ఎల్‌నినో అంటారు. జూన్ నుంచి ఆగస్ట్ మధ్య కాలంలో ఎల్‌నినో మరింత బలపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జూలై మధ్య నుంచి తూర్పు పసిఫిక్ అంతటా విస్తరిస్తుందని.. ఇదంతా రుతు పవనాల కాలంలోనే జరుగుతుందని వాతావరణ శాఖ నివేదిక స్పష్టం చేస్తుంది. సహజంగా నైరుతి రుతు పవనాల సీజన్‌లో చల్లటి వాతావరణంతో పాటు నికరంగా వర్షాల పడతాయి. ఎల్‌నినో ప్రభావంతో సముద్రం నీరు వేడెక్కటం వల్ల సముద్రం నుంచి భూమిపైకి వేడి గాలల వీస్తాయి. భూమిపై ఎక్కువగా పొడి వాతావరణం ఉంటుంది. ఉష్ణోగ్రతల పెరుగుతాయి. వర్షపాతం తక్కువగా ఉంటుంది. దీంతో కరువు వస్తుంది. దీనికితోడు అక్కడక్కడ కుండపోత వర్షాల ఉంటాయి. క్లౌడ్ బరస్టుల ఉంటాయి. దీని వల్ల విపత్తల వచ్చే ప్రమాదం ఉంది. వర్షాల తక్కువగా ఉండటం వల్ల నీళ్ల కొరత ఏర్పడుతుంది. మంచి నీళ్లకు.. సాగునీటికి ఇబ్బందుల తలెత్తుతాయి. వ్యవసాయానికి అవసరం అయిన నీళ్లు లేక పంటల పండవు. ఆదాయం లేక రైతుల, రైతు లీలకు ఇబ్బంది వస్తుంది. ఎల్‌నినో అధికారంగా ప్రారంభం అయిన భారత వాతావరణ శాఖ ప్రకటనతో ప్రభుత్వాల, ప్రజల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రైతుల పంటల సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అన్నింటికి మించి పంటలకు సంబంధించి ఆరుతడి పంటలకు రైతులను ప్రోత్సాహించాలి. సాగునీటి లభ్యత తక్కువగా ఉంటుంది కాబట్టి, వరి లాంటి పంటలకు రైతుల దూరంగా ఉండాలి. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇప్పటికైనా కార్యాచరణ సిద్ధం చేయాలి. ఎల్‌నినోకు కారణం ఓ రకంగా చెప్పాలంటే పర్యావరణ విధ్వంసమే. మన చేజేతులా పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన పాపానికి విపరీత వాతావరణ పరిస్థితుల ఎదుర్కోబోతున్నాం. వాతావరణ మార్పు, పర్యావరణ వ్యవస్థ నష్టం, భూమి ఎడారీకరణ వంటి తీవ్రమైన పరిణామాలతో మానవ-ప్రేరిత పర్యావరణ నష్టం పెరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించడం, భూమి మరియు ప్రకృతిని వాటి సహజ స్థితికి పునరుద్ధరించడం ఇప్పుడు అంరి తక్షణ కర్తవ్యం కావాలి. భూమిని రక్షించడానికి, పునరుద్ధరించడానికి యుద్ధప్రాతిపదికన చర్యల చేపట్టాలి. పర్యావరణ విధ్వంసం నిరంతరంగా సాగడంవ వల్ల మన భూమి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఎడారీకరణ, భూమి క్షీణత, కరువు అనేది మన కాలంలోని అత్యంత ముఖ్యమైన పర్యావరణ సవాళ్లలో ఒకటి. ఇటీవలే జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నాం. అయినా మనలో మార్పు కానరావడం లేదు. చెరువులను మింగేస్తున్నాం. ప్లాస్టిక్ భూతాన్ని భూమిపైకి వదిలేస్తున్నాం. మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్త అవగాహన, కార్యాచరణను ప్రోత్సహించడానికి మాటలతో సరిపెడుతున్నాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పర్యావరణంపై దృష్టి సారించి, ఏటా చర్యల తీసుకుని ఉంటే ఇలాంటి ఎల్‌నినో ప్రభఆవాల వచ్చే వచ్చేవి కావు. ఇప్పటికైనా మనమంతా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి, పద్ధతులపై దృష్టి సారించాలి. మన భవిష్యత్తు, మన తరం, భూమి పునరుద్ధరణకు చర్యల తీసుకోవాలి. ప్రభుత్వాల ఆ వైపు కార్యాచరణను రూపొందించి కచ్చితంగా అమల చేయాలి. పర్యావరణ శాస్త్రవేత్తల, ప్రేమికుల, సైన్సు సంస్థల ఎల్‌నినో దుష్ఫలితాలపై విస్తృతంగా ప్రచారంనిర్వహించాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. ద ఈ నిని ప్రజా ఉద్యమంగా దిశా నిర్దేశం చేయాలి. అన్ని పర్యావరణ పరిరక్షణ సంస్థల, వ్యక్తుల ఒక ఉద్యమంలా ఐక్యంగా పనిచేయడం ద్వారా ధరిత్రిని కాపాడుకోవాలి. ఈ క్రమంలో తక్షణంగా ప్రస్తుత విపత్తును తట్టుకునే కార్యాచరణకు రంగం సిద్ధం చేయాలి. ంద్రం తక్షణమే రాష్ట్రాలతో సంప్రతింపుల జరిపి వ్యయసాయ స ంక్షోభ నివారణకు చర్యల తీసుకోవాలి. తాగునీటి సమస్యపైనా చర్చించాలి.

EDITORIAL

# ఓట్ల చోరీ తర్వాత సీటు చోరీ

• బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది • రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం • మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజానావ, నల్లగొండ:** బీజేపీ ఓట్ల చోరీతో పాటు ఇప్పుడు సీటు చోరీకి కూడా పాల్పడుతోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. బలం లేని చోట మూడో అభ్యర్థిని బరిలోకి దింపి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఆరోపించారు. నల్లగొండలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అవగాహన సదస్సులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ పేదల పక్షాన నిలిచిన నాయకురాలు మీనాక్షి నటరాజన్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధాన మంత్రిగా చూడాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడి ఓటుహక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతోందని, బూత్‌స్థాయిలో కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని మంత్రి కోరారు. ఓటర్ల జాబితాలోని లోపాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎస్ఐఆర్ పరిశీలకుడు రామ్‌జీ, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, డిప్యూటీ మేయర్ అహ్మద్ అష్రఫ్ అలీ అమీర్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జూకూరి రమేశ్, కనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం అనుపమారెడ్డి, మాజీ జడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్యతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.14వేల కోట్ల హ్యామ్ రోడ్లకు సీఎం శంకుస్థాపన



రాష్ట్రంలో రూ.14 వేల కోట్ల వ్యయంతో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ (హ్యామ్) విధానంలో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 17న నల్లగొండ జిల్లా కనగల్ మండలంలో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడే నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. సభా ప్రాంగణం, హ్యామ్ రోడ్ల పైలాన్, హెలిప్యాడ్ స్థలాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, కనగల్ మండలంలోని ధర్వేశిపురం నుంచి డిండి వరకు నిర్మించనున్న రహదారితో పాటు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న హ్యామ్ రోడ్లన్నింటికీ ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మరో రూ.7వేల కోట్లతో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రహదారి పనులకు సంబంధించి ఆ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హ్యామ్ విధానంలో చేపట్టనున్న రోడ్లన్నింటినీ రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కోమటిరెడ్డి తెలిపారు.

### రెండేళ్లలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి


నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు తన కలల ప్రాజెక్టుగా పేర్కొన్న ఆయన, ఏఎమ్మార్పీ కాలువ లైనింగ్ పనులకు రూ.450 కోట్లు మంజూరయ్యాయని, ఈ పనులను కూడా ఈ నెల 17న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, టెంట్లు, వాహనాల పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, లైటింగ్, ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న చౌటపల్లి వాగు.. రాకపోకలకు అంతరాయం



**ప్రజానావ, మహబూబ్‌నగర్:** అచ్చంపేట నియోజకవర్గంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు చంద్రసాగర్ వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో చౌటపల్లి వాగులో భారీగా వరద నీరు చేరింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చౌటపల్లి వాగు వద్ద పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అక్కడ హై లెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి, వంతెన నిర్మాణానికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక పంపించాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా, అచ్చంపేట పట్టణంలోని మల్లంకుంట సమీప ప్రధాన రహదారి వర్షపు నీటితో చెరువును తలపించేలా మారింది. అలాగే పట్టణంలోని తొమ్మిదో వార్డు ఆదర్శ కాలనీలోని లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరి రహదారులపైకి రావడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదర్శ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### పరవళ్లు తొక్కుతున్న జలపాతం

అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలోని శ్రీశైలం ఉత్తర ముఖద్వారంగా ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రకృతి అందాలు కనువిందు చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కొండలపై నుంచి జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొండల మధ్య నుంచి జాలువారుతున్న ఈ జలపాతం ఉమామహేశ్వర క్షేత్రానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తుండగా, ప్రకృతి సోయగాలను ఆస్వాదించేందుకు పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివస్తున్నారు. వర్షాల కారణంగా జలపాతం మరింత ఉద్ధృతంగా ప్రవహిస్తూ క్షేత్ర పరిసరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయితే భారీగా నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున భక్తులు అప్రమత్తంగా ఉండాలని దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి సూచించారు.

# సిద్దిపేట విద్యార్థినికి ఐఐటీ బాంబే సీటు

• జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చాటిన గట్లమల్యాలకు చెందిన వర్ష

**ప్రజానావ, సిద్దిపేట:** జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షలో ప్రతిభ కనబరిచిన సిద్దిపేట జిల్లా విద్యార్థిని మోర వర్ష, దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఒకటైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) సీటును సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. శనివారం విడుదలైన జోసా తొలి విడత సీట్ల కేటాయింపులో ఆమెకు ఈ అవకాశం లభించింది. ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మోర వర్ష ఆల్ ఇండియా స్థాయిలో 1,544వ ర్యాంకు, ఓబీసీ విభాగంలో 263వ ర్యాంకు సాధించింది. ఈ ప్రతిభతో అత్యధిక డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఐఐటీ బాంబే సీటును దక్కించుకుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌తో పాటు ఇతర పోటీ పరీక్షల్లోనూ వర్ష ప్రతిభ చాటింది. జేఈఈ మెయిన్స్-2026లో 99.92 పర్సంటైల్ సాధించడంతో పాటు ఆలిండియా స్థాయిలో 1,362వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో 235వ ర్యాంకును సొంతం చేసుకుంది. అలాగే టీజీ ఈఏపీసెట్-2026లో రాష్ట్ర స్థాయిలో 148వ ర్యాంకు సాధించి తన అసాధారణ ప్రతిభను నిరూపించింది. నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన మోర వర్ష కుటుంబం ప్రస్తుతం సిద్దిపేటలో నివసిస్తోంది. ఆమె తల్లిదండ్రులు మోర గణేశ్, బింగి కవిత ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. మోర గణేశ్ కొహెడ మండలం గుండారెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తుండగా, బింగి కవిత నంగునూరు మండలంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. వర్ష పెద్దనాన్న మోర మోహన్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఇంట్లో నెలకొన్న విద్యా వాతావరణం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్వీయ కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థల్లో ఒకటైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించడంతో గట్లమల్యాల గ్రామంతో పాటు సిద్దిపేట జిల్లావ్యాప్తంగా ఆనందం వ్యక్తమవుతోంది.



# భారీగా గంజాయి పట్టివేత

• పల్లిపాడు సమీపంలో 200 కిలోలు స్వాధీనం
• అక్రమ రవాణాపై ఈగల్ ఫోర్స్ దాడులు

**ప్రజానావ, ఖమ్మం:** ఖమ్మం జిల్లా మండల పరిధిలోని పల్లిపాడు గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని ఈగల్ ఫోర్స్ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన తనిఖీల్లో సుమారు 200 కిలోల గంజాయి లభ్యమైంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వైరా వైపు నుంచి ఖమ్మం దిశగా వెళ్తున్న ఓ బొలెరో వ్యాన్‌ను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలో తరలిస్తున్న గంజాయి ప్యాకెట్లను గుర్తించిన అధికారులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ రవాణాకు సంబంధం ఉన్న పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ లక్షల రూపాయలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఏ ప్రాంతానికి తరలిస్తున్నారు, ఈ అక్రమ రవాణా ముఠా వెనుక మరెవరు ఉన్నారనే కోణాల్లో ఈగల్ ఫోర్స్ అధికారులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



# వెలుగులోకి ప్రాచీన శాసన స్తంభం

• చాళుక్యుల కాలానికి చెందినదిగా చరిత్ర పరిశోధకుల అంచనా

**ప్రజానావ, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రాచీన శాసన స్తంభాన్ని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ గుర్తించారు. గ్రామ శివారులో పప్పు సురేందర్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూమిలో ఈ శాసన స్తంభం లభించినట్లు ఆయన తెలిపారు. తెల్లటి గ్రానైట్ రాయితో చెక్కిన ఈ స్తంభంపై నాలుగు వైపులా జైన మతానికి చెందిన మహావీరుని శిల్పాలు చెక్కబడి ఉండగా, వాటి పైన సూర్యుడు, చంద్రుడి ప్రతిరూపాలు కూడా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే కాలగర్భంలో అక్షరాలు చెదిరిపోవడంతో వాటి ముద్రలను సేకరించడం సాధ్యం కాలేదని వివరించారు. ఇది మూల శాసన స్తంభమని, గతంలో దానిపై అక్షరాలు స్పష్టంగా కనిపించేవని స్థానిక గొర్రెల కాపరులు తెలిపినట్లు కొలిపాక శ్రీనివాస్ చెప్పారు. నంగునూరులో ఇప్పటివరకు లభించిన ఏకైక శాసనం కూడా కాలక్రమేణా దెబ్బతినడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శిల్పకళా శైలి ఆధారంగా ఈ శాసన స్తంభం చాళుక్యుల కాలానికి చెందినదిగా భావించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. నంగునూరు ప్రాంతం ఒక ప్రముఖ జైన కేంద్రంగా ఉన్నదనే విషయానికి ఈ శాసన స్తంభం మరో చారిత్రక ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్‌తో అసిస్టెంట్ లైన్‌మన్ మృతి

**ప్రజానావ, మెదక్:** సంగారెడ్డి మండలం ఇరిగిపల్లి గ్రామానికి చెందిన టీజీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ లైన్‌మన్ తలారి రంజిత్‌కుమార్ (34) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విధి నిర్వహణలో ఉండగానే చోటుచేసుకున్న ఈ విషాద ఘటన కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, గ్రామస్థులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. స్థానికుల వివరాల ప్రకారం, ఇరిగిపల్లి గ్రామానికి చెందిన గౌండ్ల భర్తయ్య వ్యవసాయ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ దెబ్బతిన్నట్లు సమాచారం అందడంతో శనివారం ఉదయం రంజిత్‌కుమార్ అక్కడికి వెళ్లాడు. ఫ్యూజ్‌ను అమర్చే పనిలో ఉండగా ప్రమాదవశాత్తు కాలు జారి, సమీపంలోని 11 కేవీ విద్యుత్ లైన్‌కు ఆయన కుడిచేయి తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే సహచరులు, స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

Singareni news

# సింగరేణిలో భారీ కుంభకోణాలు

- బొగ్గు నిల్వలపై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది: కొప్పుల ఈశ్వర్
- 40 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయనేది 'ఫేక్' అని ఆరోపణ



**ప్రజానావ, రామగుండం:** సింగరేణి సంస్థను బలహీనపరిచి నామ రూపాలు లేకుండా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రామగుండం ఆర్జీ–1 పరిధిలోని ఓసీపీ–5 బొగ్గు నిల్వలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, టీజీబీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో వరుస కుంభకోణాలకు తెరలేపిందని ఆయన విమర్శించారు. ఓబీ కాంట్రాక్టులు, సోలార్ పవర్ ప్లాంట్లు, డెటోనేటర్ సరఫరా, పవర్ ప్రాజెక్టుల వ్యవహారాల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. సింగరేణి వెబ్‌సైట్‌లో ఉన్న అధికారిక లెక్కల ప్రకారం ఆర్జీ–1 ఓసీపీ–5లో సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, సంస్థవ్యాప్తంగా 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు చూపిస్తున్నారని పేర్కొన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని, బొగ్గు పేరుతో మట్టి, రాళ్ల కుప్పలను చూపిస్తున్నారని ఆరోపించారు. అక్కడ 50 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు కూడా కనిపించడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ ఒకప్పుడు వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించి ప్రాంత అభివృద్ధికి దోహదపడిందని గుర్తు చేసిన కొప్పుల ఈశ్వర్, ప్రస్తుతం సంస్థ భవిష్యత్తుతో పాటు కార్మికుల జీవనోపాధితో ప్రభుత్వం ఆటలాడుతోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బొగ్గు నిల్వలపై ప్రభుత్వం ప్రకటిస్తున్న గణాంకాలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేని బొగ్గును లెక్కల్లో ఎలా చూపిస్తున్నారో ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజాధనాన్ని వృథా చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇటీవల గోదావరిఖనిలో మాజీ మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో డిపెండెంట్ ఉద్యోగాల అంశం ప్రస్తావనకు వచ్చిందని తెలిపారు. సుమారు 400 మంది కార్మికుల ఉద్యోగ నియామకాల విషయంలో జాప్యం జరుగుతోందని, ఈ విషయం బయటకు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారన్నారు. త్వరలోనే ఆయా కార్మికులకు నియామక పత్రాలు అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణిలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అన్ని వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## వేజ్‌బోర్డు కమిటీ ఏర్పాటు ఆలస్యం చేయొద్దు

**లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తాం: ఏఐసీడబ్ల్యూఎఫ్**

**ప్రజానావ, రామగుండం:** గోదావరిఖనిలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీడబ్ల్యూఎఫ్) వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఫెడరేషన్ అధ్యక్షుడు జీకే శ్రీవాస్తవ జెండా ఆవిష్కరణతో సమావేశాలను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జాతీయ అధ్యక్షుడు సుదీప్ దత్తా, ఉపాధ్యక్షుడు తపన్ సేన్, ప్రధాన కార్యదర్శి డీడీ రామానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్త లేబర్ కోడ్ల పేరుతో బొగ్గు గని కార్మికులకు సంబంధించిన వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటును ఆలస్యం చేయడం సరికాదన్నారు. కోల్ ఇండస్ట్రీలో మాత్రమే లేబర్ కోడ్ల అమలును అంగీకరించబోమని, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటం చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరుగుతోందని, ప్రభుత్వ రంగ బొగ్గు పరిశ్రమలను ప్రైవేటీకరణ దిశగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బొగ్గు రంగాన్ని పరిరక్షించేందుకు కార్మిక వర్గ ఐక్యత అవసరమని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో పాటు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.<

## సింగరేణి సీఎండీని కలిసిన పోలీస్ కమిషనర్



**ప్రజానావ, రామగుండం:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం సింగరేణి సంస్థ సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, సంస్థ సంచాలకుడు గౌతమ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఇల్లందు క్లబ్‌కు విచ్చేసిన సింగరేణి ఉన్నతాధికారులను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరస్పర మర్యాదలు మార్చుకున్న అధికారులు సమావేశమయ్యారు.

## మ్యాథ్యూస్ జాన్సన్‌కు సన్మానం

**ప్రజానావ, రామగుండం:** ఆర్జీ–1 గోదావరిఖని 2 ఇంక్లైన్ గనిలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది 11 ఇంక్లైన్ గని మేనేజర్‌గా బదిలీ అవుతున్న మ్యాథ్యూస్ జాన్సన్‌కు శనివారం ఘన సన్మానం నిర్వహించారు. 2 ఇంక్లైన్ గనిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేస్తూ ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. పి. రవి (హెడ్ ఓవర్‌మ్యాన్), వర్క్ ఇన్‌స్పెక్టర్ (మైనింగ్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యాక్టింగ్ మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జాన్సన్ డిప్యూటీ మేనేజర్‌గా గని కార్మికుల సంక్షేమం, గని నిర్వహణలో విశేష సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు రంగు శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, పెంచాల తిరుపతి, బీసీ సంఘం నాయకులు వెంకటరెడ్డి, ఓవర్‌మెన్లు సత్యనారాయణ, మధుబాబు, అన్వేష్, శివసాయి, నవీన్, సెక్షన్ ఇన్‌చార్జ్ ఎస్.కె. సల్మాన్ ఖాన్, ఫిట్ ఇంజనీర్ కోల మల్లేశం, అండర్ మేనేజర్ శ్రీకాంత్, గంగారపు లింగమూర్తి, సురేష్, సిరిపురం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## కూలీల మధ్య వృద్ధ దంపతుల షష్టిపూర్తి

**ప్రజానావ, వరంగల్ :** ఆడంబరాలు, భారీ ఖర్చులతో శుభకార్యాలు నిర్వహించడం సాధారణంగా మారిన నేటి సమాజంలో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ గ్రామానికి చెందిన కూలీలు మానవీయ విలువలకు అద్దం పట్టేలా ఓ ప్రత్యేక వేడుకను నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. రేగొండకు చెందిన ఓ నిరుపేద వృద్ధ దంపతులు తమ వైవాహిక జీవితంలో 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, వారితో కలిసి ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే తోటి కూలీలు షష్టిపూర్తి వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఎలాంటి ఖర్చులు లేకుండా, తాము నిత్యం పనిచేసే ఉపాధి హామీ పథకం పనిస్థలాన్నే వేడుక వేదికగా మార్చారు. శ్రమను సంబరంగా మార్చుకుంటూ, మనుషుల మధ్య బంధాలు, ప్రేమాభిమానాలే నిజమైన సంపద అని చాటి చెప్పిన రేగొండ శ్రామికుల పెద్దమనసుపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# జీవన్‌రెడ్డి వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధం

- బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది: ఆది శ్రీనివాస్
- వేములవాడ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం



**ప్రజానావ, వేములవాడ:** బీఆర్ఎస్ నాయకుడు జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించే విధంగా ఉన్నాయని, వాటితో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆత్మ కూడా బాధపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విమర్శించారు. శనివారం వేములవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల బీఆర్ఎస్ నిర్వహించిన సభలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని రూ.75 వేల కోట్ల అప్పులతో బీఆర్ఎస్‌కు అప్పగించగా, పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల భారంలోకి నెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలోనే శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, జూరాల, ఎల్లంపల్లి వంటి కీలక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడానికి కారణమైన అంశాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన ఆయన, వరద కాలువ, ఎల్లంపల్లి ప్రాజెక్టుల పనులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ సూచనల మేరకే ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. వేములవాడలో రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణం, కాళికోట సూరమ్మ ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో వెనుకబడిన వేములవాడను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.



## చిక్కాల కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

- అశ్విన్‌రావు ఆకస్మిక మృతిపై ప్రగాఢ సంతాపం
- బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు కుటుంబాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించారు. ఈ నెల 7న చిక్కాల రామారావు తనయుడు అశ్విన్‌రావు ఆకస్మికంగా మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కేటీఆర్, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం కుటుంబ సభ్యులకు కలగాలని ఆకాంక్షిస్తూ, అశ్విన్‌రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు నోటీసులు

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన కేసులో 24 మందికి సమాచారం
- సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల వెల్లడి



**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిర్వహించిన నిరసన కార్యక్రమానికి సంబంధించి నమోదైన కేసులో కాంగ్రెస్ పార్టీకి చెందిన 24 మంది నాయకులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై శంకర్ నాయక్, కేసు వివరాలతో కూడిన నోటీసులను ఆయా నాయకులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నందున, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి తగిన గౌరవం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు జోక్యం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఆ కేసుకు సంబంధించి విచారణ ప్రక్రియలో భాగంగా నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. నోటీసులు అందుకున్న వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీతో పాటు బైరినేని రాము, శ్రీకాంత్ గౌడ్, మునిగల రాజు, మిరాల శ్రీనివాస్, ఎడ్ల తిరుపతి, బండి పరుశురాం, కొంపెల్లి శ్యామ్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కరీంనగర్‌లో భట్టికి ఘన స్వాగతం పలికిన పొన్నం



**ప్రజానావ, కరీంనగర్:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్‌కు చేరుకోగా జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కొద్దిసేపు బస చేసిన ఆయనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పరిపాలనా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో కోట్ల మోసం.. మహిళ అరెస్ట్

- నకిలీ నియామకాలతో వందలాది నిరుద్యోగులకు టోకరా
- ఉమ్మడి జిల్లాల్లో 20కిపైగా కేసులు నమోదు
- అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన



**ప్రజానావ, ఆదిలాబాద్:** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి వందలాది మంది నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడిన ముఠాలో కీలక సభ్యురాలైన హైదరాబాద్‌కు చెందిన సుజాత ఠాకూర్‌ను ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ముఠాపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 20కిపైగా కేసులు నమోదైనట్లు వెల్లడించారు. 'అనంత ఈ సొల్యూషన్స్', 'విద్యాదాన్ ఆర్గనైజేషన్' పేర్లతో నకిలీ నియామక ప్రక్రియలు నిర్వహిస్తూ, ప్రభుత్వ అనుమతులు ఉన్నట్లు నమ్మించి నిరుద్యోగులను మోసం చేసినట్లు విచారణలో తేలిందన్నారు.

## రేణిగుంటలో ఇసుక రీచ్

**ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**ప్రజానావ, తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇసుక రీచ్ ప్రారంభం వల్ల స్థానిక యువతతో పాటు గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రీచ్ నిర్వహణ ద్వారా గ్రామానికి మాత్రమే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధి, ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే, పోలీసులు తనిఖీల సమయంలో వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్, ఎస్సై అన్వర్, సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గనుల శాఖ అధికారులు, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు రాములు యాదవ్, ఎల్క రాజు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్‌కుమార్, తమ్మినవేని రమేష్, కంది అశోక్‌రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# సమస్యల పరిష్కారానికి పోరాటం

- జీవనభృతి రూ.4,016 అమలు చేయాలి
- రిటైర్మెంట్ పెన్షన్ రూ.6,000కు పెంచాలని డిమాండ్
- జూలై 29న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలకు పిలుపు

**ప్రజానావ, సిరిసిల్ల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా బీడీ పరిశ్రమతో పాటు దానిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమ విమర్శించారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక బీవీనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు రమేష్‌చంద్ర అధ్యక్షత వహించారు. బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించిన నాయకులు, కార్మికుల పరిస్థితులపై సర్వేలు నిర్వహించి దశలవారీగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎస్వీ రమ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన సెస్ వెల్ఫేర్ బోర్డును రద్దు చేయడం వల్ల లక్షలాది మంది కార్మికుల సంక్షేమానికి నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ కార్మికులకు నెలకు రూ.4,016 జీవనభృతి అందించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయ లేదని విమర్శించారు. బీడీ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం రిటైర్మెంట్ పెన్షన్‌ను నెలకు రూ.6,000కు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవనభృతి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూలై 29న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా కార్యదర్శి సూరం పద్మతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

- పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి
- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్



శనివారం జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు.

**చండీగఢ్ :** పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆప్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారం జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల ప్రచారా నికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్ని కల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబిం బిస్తోందని అన్నారు. ఆప్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొన సాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేం దుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభు త్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్య లు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి డా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు. పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వర కు ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజ్రీవాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్య మంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

# ఫ్రాన్స్‌లో జీ7 దేశాల సదస్సు

## విదేశీ పర్యటనకు బయల్దేరిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఫ్రాన్స్, స్లోవేకియాలలో మోదీ పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఆయా దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలపై చర్చలు జరపడంతోపాటు ఫ్రాన్స్‌లో జరిగే జీ7 దేశాల సదస్సులో కడా పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ దేశాధినేతలతో సమావేశమవుతారు. ఇందుకోసం న్యూఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటి సారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితో పాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు. 16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

# విజయ్ కుటుంబంలో అనూహ్య పరిణామం

- భార్య సంగీతను మళ్లీ కుటుంబంలోకి తీసుకు వచ్చే యత్నం
- రంగంలోకి దిగిన విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్



**చెన్నై :** తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ సంసారం చక్కదిద్దే పనిలో ఆయన తల్లి శోభ రంగంలోకి దిగినట్లు సమాచారం. సిఎం కావడంతో విజయ్ ప్రస్తుతం ప్రజాసేవలో మునిగిపోయారు. పదవి చేపట్టిన దగ్గరనుంచి ఆయన ప్రజలకు మంచి చేయాలని చూస్తున్న వేళ క్షణం తీరికి లేకుండా ఉన్నారు. ఇంకోపక్క ఇండస్ట్రీ కి డా దగ్గరగానే ఉంటున్నారు. ఇక ఇదంతా పక్కన పెడితే.. విజయ్ వ్యక్తిగత విషయం ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గత కొంతకాలంగా విజయ్, ఆయన భార్య సంగీత విడివిడిగా ఉంటున్న విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో విజయ్ భార్య సంగీత.. తన భర్త నటి త్రిషతో రిలేషన్ లో ఉన్నారని, తనను, తన పిల్లలను ఆయన మోసం చేశారని, తనకు విడాకులు ఇప్పించాలని కోర్టులో సు వేశారు. విజయ్ సీఎం అయ్యినప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం అప్పుడు కానీ.. సంగీత, పిల్లలు ఆయన పక్కన లేరు. దీంతో వీరిమధ్య దూరం బాగా పెరిగిందని, సంగీత ఇక లండన్ నుంచి రాదనుకున్నారు. త్వరలోనే విజయ్.. త్రిషను పెళ్ళి చేసుకుంటున్నట్లు డా వార్తలు వినిపించాయి. ఇక తాజాగా ఇండస్ట్రీ మొత్తానికి షాక్ ఇచ్చినట్లు విజయ్ – సంగీత కలిసిపోయారని సమాచారం. వీరిద్దరి మధ్య ఉన్న మనస్పర్థలను పరిష్కరించి, ఈ జంటను తిరిగి ఒకటి చేయడానికి కుటుంబ సభ్యులు తెరవెనుక గట్టి ప్రయత్నాలే చేసినట్లు తెలుస్తోంది. కొడుకు– కోడలిని కలపడానికి విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్ అత్యంత కీలక పాత్ర పోషించారని తెలుస్తోంది. కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అలాగే కుటుంబ బంధాలను కాపాడుకోవడానికి శోభ స్వయంగా కోడలు సంగీతతో మాట్లాడి, ఇరుపక్షాల మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం అయ్యేలా చేసినట్లు సమాచారం. తల్లి చేసిన ఈ గట్టి ప్రయత్నాల వల్లనే విజయ్ – సంగీత మళ్లీ కలిసి ఒ ఇంట్లో ఉండటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెన్నై వర్గాల సమాచారం. విజయ్ త్వరలోనే పూర్తిస్థాయి రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్న తరుణంలో.. భార్య సంగీత మళ్లీ ఆయన పక్కన చేరడం పొలిటికల్‌గా డా విజయ్‌కు చాలా ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంకోపక్క విజయ్ కొడుకు జేసన్ సంజయ్‌కి కూడా ఇప్పుడు తండ్రి సపోర్ట్ చాలా అవసరం. అందు సంగీత డా భర్తతో ఉండడానికి ఒప్పుకొన్నారని అంటున్నారు. ప్రేమ, పెళ్ళి అంటూ విజయ్ వెనుక తిరిగిన త్రిషకు ఇప్పటి వరకు ఒరిగింది ఏం లేదు. అలాంటప్పుడు విజయ్ – సంగీత కలిసిపోతే త్రిష సైలెంట్ గా ఉంటుందా.. అన్న చర్చ డా సాగుతోంది.

# తృణమూల్‌లో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు

**న్యూఢిల్లీ :** తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అస మ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి ంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారం కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటి ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించా లని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడా నికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమా వేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మ తి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహు వా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు. ఇదిలావుంటే టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండం టూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ శనివారం యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు. సంత కాల ఫోర్జరీ కేసులో అభిషేక్ తరఫున కల్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ సులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ సులో కల్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపో యాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పం దించారు. కల్యాణ్ బెనర్జీ తనకంటే పెద్దవారని, ఆయన తన అభిప్రాయాలను చెప్పడంలో తప్పు లేదని, చిన్నప్పటి నుంచి తనను ఆయన చూశా రని, ఆయన గురించి తాను ఏమీ మాట్లాడలేనని అన్నారు. ఈ క్రమంలో అభిషేక్ తన కుమారుడి లాంటివాడని కల్యాణ్ బెనర్జీ ప్రకటించడంతో టీఎంసీ అధినాయకత్వం ఊపరి పీల్చుకుంది. కాగా, కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందం టూ కొందరు చేస్తున్న ఊహాగానాలను కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు తోసిపుచ్చారు. కాంగ్రెస్‌లో టీఎంసీ కలవబోవడం లేదని చెప్పారు. రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తారంటూ వస్తున్న వార్తలపై సూచిగా స్పందించారు. 'వాళ్లు ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చు. బీజేపీ గొడుకు కింద పనిచేయాలను కుంటున్నారు. ఇదంతా ఓ కుట్ర. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే బీజేపీతో పనిచేయాలను కుంటున్నట్టు చెబుతున్నారు. తమ నియోజకవర్గాలకు ఒక్కసారి కూడా వెళ్లని వాళ్లు ప్రజలకు చేసేదేముంటుంది? బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పీకన్కొసారు. గత నెలరోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేశారు? మమ్మల్ని బీజేపీ వేధిస్తోంది, పోలీసులు వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఏ విపక్షానికి రాలేదు. 19 మంది ఎంపీలు వెళ్లిపోవాలనుకున్నా వాళ్లను బీజేపీ చేర్చుకోదఅని కల్యాణ్ బెనర్జీ అన్నారు.

# మ్యాగీ నూడిల్స్‌లో పురుగులు

## సోషల్ మీడియా వార్తలను ఖండించిన నెస్లే

**న్యూఢిల్లీ :** మ్యాగీ నూడుల్స్‌లో పురుగులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న విమర్శలపై నెస్లే ఇండియా సంస్థ స్పందించింది. అవన్నీ నిరాధార ఆరోపణలని స్పష్టం చేసింది. మ్యాగీ ప్యాకెట్‌లో పురుగులు కనిపించాయని ఓ నెటిజన్ చేసిన పోస్ట్ వైరల్ కావడంతో ఈ అంశంపై చర్చ మొదలైంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఈ ఫిర్యాదుపై దృష్టి సారించి, సంస్థ నుంచి వివరణ కోరింది. తమ ఉత్పత్తులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన ఫైలింగ్‌లో నెస్లే స్పష్టం చేసింది. మ్యాగీ నూడుల్స్‌పై ఆరోపణలు ఒక ధ్రువీకరించని సోషల్ మీడియా ఖాతా నుంచి వచ్చాయని నెస్లే ఇండియా స్పష్టం చేసింది. ఫిర్యాదు చేసిన వ్యక్తిని సంప్రదించి నమూనా పంపించాలని పలుమార్లు కోరినా ఎలాంటి స్పందనా రాలేదని తెలిపింది. దీంతో అసలు ఉత్పత్తి నమూనాను పరిశీలించే అవకాశం లభించలేదని పేర్కొంది. ఆరోపణలు వచ్చిన బ్యాచ్‌కు సంబంధించిన రిఫరెన్స్ నమూనాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్‌కు పంపించినట్టు నెస్లే వెల్లడించింది. ఆ పరీక్షల్లో ఎలాంటి పురుగులు లేదా ఇతర కలుషిత పదార్థాల ఆనవాళ్లు కనిపించలేదని, ఉత్పత్తి నాణ్యతా ప్రమాణాలకు పూర్తి అనుగుణంగా ఉందని రిపోర్ట్ వచ్చినట్టు కంపెనీ పేర్కొంది.

# మహిళపై కొడవలితో దాడి

- పాల్ఘర్ జిల్లాలో కలకలం రేపిన ఘటన
- నిందితుడి కోసం గాలింపు

**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా బోయిసర్‌లో 27 ఏళ్ల మహిళా ఉద్యోగినిపై ఓ యువకుడు పట్టపగలు కొడవలితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన బాధితురాలిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో ఏకపక్ష ప్రేమ కారణంగానే నిందితుడు అమోల్ ములే ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఘటన అనంతరం పరారైన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అభిషేక్ బెనర్జీ ఇంట్లో పోలీసుల తనిఖీలు

## తాళం పగులగొట్టి సోదాలు చేశారని టీఎంసీ ఆరోపణ



**కోల్‌కతా :** తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీవ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశ చూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నా రు. దీనికి ముందు శుక్రవారంనాడు అభిషేక్ బెనర్జీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీఐడీ టీవ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైవ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం సును సీఐడీకి అప్పగించారు. కాగా, టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్రాకు చెందిన పలు నివాసాలపై ఈడీ అధికారులు శనివారంనాడు దాడులు జరిపారు. భవానీపూర్‌లోని ఆయన నివాసంతో పాటు ఎనిమిది ప్రాంతాల్లో ఈడీ దాడులు జరిపినట్టు తెలుస్తోంది. మున్సిపల్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి ఈడీ ఈ దాడులు జరిపినట్టు చెబుతున్నారు.

# పెళ్లి పేరుతో మోసం


- రూ.27.54 లక్షల బంగారం, నగదుతో వధువు పరార్
- భార్యతో పాటు 9 మందిపై కేసు నమోదు
- అంతర్రాష్ట్ర ముఠా కోణంలో దర్యాప్తు



**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలోని ధారాశివ్‌లో ఓ ప్రభుత్వ ఉద్యోగిని పెళ్లి పేరుతో మోసం చేసి రూ.27.54 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదుతో పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడు శివరాజ్ ఫిర్యాదు మేరకు అతని భార్య శుభాంగి అలియాస్ సాక్షి వార్లేతో పాటు మొత్తం తొమ్మిది మందిపై ఆనంద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మే 13న వివాహం జరిగిన అనంతరం నెల రోజులు గడవకముందే వధువు తన బంధువుల సహాయంతో 17 తులాల బంగారు ఆభరణాలు, నగదుతో పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం రూ.50 లక్ష లు ఇవ్వాలని బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఆరోపించారు. ఇంట్లో మరిచిపోయిన మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా, వధువు ఇతర యువ కులతో వివాహాలకు సంబంధించిన ఫొటోలు, సందేశాలు బయటపడటంతో మోసం వెలుగు లోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన వెనుక అంతర్రాష్ట్ర ముఠా ప్రమేయం ఉండొచ్చనే అనుమానంతో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గాల్లో పిడుగుపాటుకు గురైన విమానం

- అప్రమత్తమైన పైలట్.. తిరిగి కొలంబోకు మళ్లింపు
- 207 మంది ప్రయాణికులు, 16 మంది సిబ్బంది సురక్షితం



**కొలంబో :** కొలంబో నుంచి సిడ్నీకి బయలుదేరిన శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానం గాల్లో ప్రయాణిస్తున్న సమయంలో పిడుగుపాటుకు గురైంది. అయితే పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో విమానాన్ని సురక్షితంగా తిరిగి కొలంబో విమానాశ్రయానికి మళ్లించి ల్యాండ్ చేశారు. దీంతో విమానంలో ఉన్న ప్రయాణికులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన యూఎల్–606 విమానం శుక్రవారం కొలంబో నుంచి సిడ్నీకి బయలుదేరింది. ఇందులో 207 మంది ప్రయాణి కులు, 16 మంది సిబ్బంది ఉన్నారు. ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే భారీ శబ్దం వినిపిం చడంతో పాటు ఒక ఇంజిన్ వద్ద మంటలు కనిపిం చినట్లు సమాచారం. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన విమాన సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పిడుగుపాటు కారణంగా ఒక ఇంజిన్‌కు స్వల్ప నష్టం వాటిల్లినప్పటికీ ఎలాంటి ప్రమాదం లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పైలట్లు ప్రయాణికులకు వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా విమానాన్ని తిరిగి కొలంబోకు మళ్లించా రు. ఈ ఘటనపై శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ స్పంది స్తూ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విమానాన్ని వెనక్కి తీసుకువచ్చామని, అది సురక్షితంగా ల్యాండ్ అయిందని వెల్లడించింది. అనంతరం ప్రయాణికుల గమ్యస్థాన ప్రయాణం కోసం ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేసిన ట్లు తెలిపింది. విమానాలు పిడుగుపాట్లను తట్టుకునేలా ప్రత్యేక రక్షణ వ్యవస్థలతో రూపొందించబడతాయని నిపుణులు చెబుతున్నారు. పిడుగు పడినప్పటికీ విద్యుత్ ప్రవాహం విమానం లోపలికి ప్రవేశించకుండా, ప్రయాణికులకు ఎలాంటి హాని కలగకుండా ఆధునిక సాంకేతిక భద్రతా వ్యవస్థలు పనిచేస్తాయని పేర్కొంటున్నారు.



# ఆస్తి వివాదం విషాదం

- తండ్రిని హత్య చేసిన కుమారుడు
- అడ్డుకున్న కుమార్తెకు తీవ్ర గాయాలు.. నిందితుడి అరెస్టు

**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆస్తి వివాదం విషాదానికి దారితీసింది. కోర్టు ఆదేశాల మేరకు వివాదాస్పద ఆస్తిని 84 ఏళ్ల జాఫర్ కమ్రుద్దీన్ పటేల్‌కు అప్పగించిన అనంతరం, ఆయన కుమారుడు అబ్దుల్ రెహమాన్ పటేల్ పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. తండ్రిని రక్షించేందుకు ప్రయత్నించిన కుమార్తెపై కూడా నిందితుడు దాడి చేయడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఘటన అనంతరం పరారైన అబ్దుల్ రెహమాన్ పటేల్‌ను పోలీసులు అదే రోజు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మోడీ - ట్రంప్ భేటీ

- ఫ్రాన్స్‌లో ద్వైపాక్షిక అంశాలపై చర్చలకు అవకాశం
- పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో సమావేశానికి ప్రాధాన్యం



**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీ7 శిఖరాగ్ర సమా వేశం సందర్భంగా ఫ్రాన్స్‌లో భేటీ కానున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. జూన్ 17న జరగనున్న ఈ సమావేశంలో ఇరు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక అంశాలతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పశ్చి మాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్ప డింది. గత ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో వీరిద్ద రూ చివరిసారిగా సమావేశమయ్యారు. జీ7లో భారత్ సభ్యదేశం కాకపోయినా, ఆతిథ్య దేశమైన ఫ్రాన్స్ ఆహ్వానం మేరకు ఈ సదస్సులో పాల్గొం టోంది. ఫ్రాన్స్, స్లోవేకియా పర్యటనకు బయలు దేరిన ప్రధాని మోదీ, ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో స్పందించారు. పర్యటనలో భాగంగా ద్వైపాక్షిక చర్చలు, ప్రవాస భారతీయులతో సమావేశాలు సహా పలు కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల బలోపేతమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే వాణిజ్య నౌకలు అమెరికా ఆంక్షలు, ఆదేశాలను పాటించాలని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. అమెరికా విధించిన నౌకా దిగ్బంధనాన్ని ఉల్లంఘించడం, ఇరాన్ చమురును అక్రమంగా రవాణా చేయడాన్ని సహించబోమని హెచ్చరించారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్తో జరిగిన చర్చల్లో ఈ అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. భారతీయు లు ప్రయాణిస్తున్న నౌకలపై జరుగుతున్న దాడుల అంశాన్ని రూబియో దృష్టికి తీసుకెళ్లిన జైశంకర్, వాటిపై భారత ఆందోళనను వ్యక్తం చేసినట్లు సమాచారం.

# అమెరికా - ఇరాన్ మధ్య శాంతి సంకేతాలు

## 24 గంటల్లో ఒప్పందమంటూ పాక్ ప్రధాని ప్రకటన

**వాషింగ్టన్:** అమెరికా–ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంపై పాకిస్థాన్, ఇరాన్ నుంచి భిన్న ప్రకటనలు వెలువడటంతో అంతర్జాతీయ వర్గా ల్లో ఆసక్తి నెలకొంది. అమెరికా–ఇరాన్ మధ్య ఈ ఆదివారం శాంతి ఒప్పందం కుదిరే అవ కాశం ఉందని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీ ఫ్ ప్రకటించారు. ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ వేగంగా సాగుతోందని, ఎలక్ట్రానిక్ సం తకాలు, సాంకేతిక స్థాయి చర్చలకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాల సాధారణీకరణ దిశగా కీలక ముందడుగు పడనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, షెహబాజ్ షరీఫ్ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే ఇరాన్ స్పందించింది. ఆదివారం ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశాన్ని ఖండిస్తూ, ప్రక్రియ పూర్తవడానికి మరింత సమ యం అవసరమని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ, ఇస్లామాబాద్ మెమోరాండంపై రానున్న రోజుల్లో సంతకాలు జరిగే అవకాశాన్ని పూర్తిగా తోసిపుచ్చలే మని పేర్కొన్నారు. దీంతో అమెరికా–ఇరాన్ చర్చలపై స్పష్టత కోసం అంతర్జా తీయ వర్గాలు ఎదురు చూస్తున్నాయి. ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్న ప్పటికీ, ఒప్పందం కుదిరే సమయంపై ఇంకా అనిశ్చితి నెలకొంది.

# గిల్ సేన బోణీ

## తొలి వన్డేలో అఫ్గాన్‌పై టీమిండియా 7 వికెట్ల విజయం

- రాణించిన గిల్, కేఎల్ రాహుల్ • రెహ్మానుల్లా గుర్బాజ్ సెంచరీ వృథా



**ధర్మశాల:** అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. ధర్మశాల వేదికగా శనివారం జరిగిన తొలి వన్డే సమష్టిగా రాణించిన టీమిండియా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 25 ఓవర్లకు కుదించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్థాన్ 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటైంది. రెహ్మానుల్లా గుర్బాజ్(51 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లతో 102) శతకంతో చెలరేగగా.. కెప్టెన్ హష్మతుల్లా షాహిదీ(27), అజ్మతుల్లా ఒమర్జాయ్(26) డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్(3/27), హర్ష్ దూబే(3/47) మూడేసి వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, నితీష్ కుమార్ రెడ్డి(2/31) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 22.5 ఓవర్లలో 3 వికెట్లకు 195 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(66 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 84 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇషాన్ కిషన్(22 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34), కేఎల్ రాహుల్(19 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 39 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అఫ్గాన్ బౌలర్లలో జియూర్ రెహ్మాన్, రషీద్ ఖాన్ తలో వికెట్ తీసారు. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1–0తో ఆధిక్యంలో నిలిచింది.

### రోహిత్ విఫలమైనా..

195 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన రోహిత్ శర్మ(16) రనౌట్‌గా వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో ఇషాన్ కిషన్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 70 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని రషీద్ ఖాన్ విడదీసాడు. ఇషాన్ కిషన్(34)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు రాగా.. శుభ్‌మన్ గిల్ 37 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే అయ్యర్(12)ను జియూర్ రెహ్మాన్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. కేఎల్ రాహుల్(19 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 39 నాటౌట్)తో కలిసి గిల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే బుధవారం లక్నో వేదికగా జరగనుంది.



### గిల్ తప్పిదం.. అర్ష్‌దీప్ అసహనం

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన ఘోర తప్పిదంతో టీమిండియా మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్‌లో రివ్యూ తీసుకోకుండా ఘోర తప్పిదం చేసింది. దాంతో అఫ్గానిస్థాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. టీమిండియా రివ్యూ తీసుకొని ఉంటే రెహ్మానుల్లా గుర్బాజ్ 14 పరుగులకే ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగేవాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన 3వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని అర్ష్‌దీప్ సింగ్ గుడ్ లెంగ్త్ డెలివరీ వేయగా.. గుర్బాజ్ షాట్ ఆడటంలో తడబడ్డాడు. దాంతో బంతి ప్యాడ్స్‌కు తాకింది. భారత ఆటగాళ్లు ఎల్బీ కోసం గట్టిగా అప్పీల్ చేయగా అంపైర్ స్పందించలేదు. బ్యాట్‌కు సమీపంగా వెళ్లడంతో ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుందని భారత ఆటగాళ్లు పొరబడ్డారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్‌సైడ్ ఎడ్జ్ అయ్యిందంటూ సైగలు చేశాడు. ముఖ్యంగా స్లిప్ కార్డన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ శర్మ కూడా ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుందని రివ్యూ తీసుకోవద్దని సూచించాడు. కానీ రిప్లేలో ఇన్‌సైడ్ ఎడ్జ్ కాలేదని తేలింది. అంతేకాకుండా ఔట్ అని స్పష్టమైంది. దాంతో అర్ష్‌దీప్ సింగ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. బౌండరీ లైన్ దగ్గర నిల్చొని చేతులు పైకెత్తి అసహనం వ్యక్తం చేశాడు.

## సెమీస్‌లో ఓడిన సింధు

- యమగూచిపై 20–22, 12–21 తేడాతో పరాజయం


**సిడ్నీ:** స్టార్ షట్లర్ పీవీ సింధుకు మళ్లీ నిరాశే. ఆస్ట్రేలియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో ఆమె పోరాటం సెమీస్‌లో ముగిసింది. శనివారం మహిళల సింగిల్స్‌లో హోరాహోరీ మ్యాచ్‌లో సింధు 20–22, 12–21తో అకానె యమగూచి (జపాన్) చేతిలో ఓడింది. యమగూచితో గత ఆరు మ్యాచ్‌ల్లో సింధుకు ఇది అయిదో ఓటమి. ఇదిలాఉంటే ఆసియా క్రీడల కోసం బరిలో దిగే షట్లర్ల జాబితాను భారత బ్యాడ్మింటన్ సమాఖ్య (బాయ్) ప్రకటించింది. రెండుసార్లు ఆసియా క్రీడల్లో పతకం సాధించిన పీవీ సింధుతో పాటు ఉన్నతి హూడా మహిళల సింగిల్స్ బరిలో ఉన్నారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, ఆయుష్ శెట్టిలకు అవకాశం దక్కింది. సాత్విక్ సాయిరాజు, చిరాగ్ శెట్టి జోడీ డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగుతోంది. మహిళల డబుల్స్‌కు ట్రీసా జాలీ–గాయత్రి గోపీచంద్.. కవిప్రియ సెల్వం–సిమ్రాన్ సింఘి ఎంపికయ్యారు. కిదాంబి శ్రీకాంత్, తరుణ్ మన్నెపల్లి టీమ్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపిక చేసిన బృందంలో ఉన్నారు.

## ఆసీస్ చేతిలో దక్షిణాఫ్రికా చిత్తు

**మాంచెస్టర్:** మహిళల టీ20 ప్రపంచకప్ హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియా అంచనాలకు తగ్గట్లే టోర్నీని ఆరంభించింది. శనివారం తన తొలి మ్యాచ్‌లో ఆసీస్.. బలమైన దక్షిణాఫ్రికాను 65 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మొదట ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (50), ఎలీస్ పెర్రీ (36), జార్జియా వేర్‌హామ్ (32; 22 బంతుల్లో 6×4) రాణించడంతో ఆసీస్ 8 వికెట్లకు 172 పరుగులు చేసింది. ఓపెనర్లు బెత్ మూనీ (7), జార్జియా వోల్ (0)తో పాటు స్టార్ బ్యాటర్ ఆష్లీ గార్డ్‌నర్ (1) విఫలమైనప్పటికీ.. ఆసీస్ పెద్ద స్కోరు చేయగలిగింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంలబా (2/22), అయబోంగా ఖకా (2/33) రాణించారు. ఛేదనలో ఘోరంగా విఫలమైన దక్షిణాఫ్రికా.. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జార్జియా వేర్‌హామ్ (3/13), సోఫీ మోలనూ (2/17), అలానా కింగ్ (2/26)ల ధాటికి 16.4 ఓవర్లలో 107 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (44), నదైన్ డిక్లెర్క్ (25) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు.

## ప్రపంచకప్‌లో తొలి డ్రా

- కెనడా, బోస్నియా హెర్జెగోవినా పోరు 1–1తో సమం
- ఆతిథ్య జట్టుకు చరిత్రలో తొలి ప్రపంచకప్ పాయింట్



**టొరంటో:** ఫిఫా ప్రపంచకప్‌లో తొలి డ్రా నమోదైంది. గ్రూప్–బి మ్యాచ్‌లో ఆతిథ్య కెనడా, బోస్నియా హెర్జెగోవినా జట్లు 1–1తో సమంగా నిలిచాయి. దీంతో రెండు జట్లకు చెరో పాయింట్ లభించగా, ప్రపంచకప్ చరిత్రలో కెనడా తన తొలి పాయింట్‌ను ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు దూకుడుగా ఆడినా, 21వ నిమిషంలో బోస్నియా హెర్జెగోవినా ఆధిక్యంలోకి వెళ్లింది. కార్నర్ కిక్‌ను కొలాసినాచ్ అందించిన బంతిని జొవో లుకిచ్ అద్భుతమైన హెడ్డర్‌తో గోల్‌గా మలిచాడు. లుకిచ్‌కు ఇది అంతర్జాతీయ కెరీర్‌లో తొలి గోల్ కావడం విశేషం. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి బోస్నియా 1–0 ఆధిక్యంతో నిలిచింది. బంతిపై అధిక నియంత్రణ సాధించిన కెనడా పలుమార్లు ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడులు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. 54వ నిమిషంలో రిచీ లార్యీకి లభించిన మంచి అవకాశాన్ని బోస్నియా ఆటగాడు కొలాసినాచ్ అడ్డుకోవడంతో బంతి క్రాస్‌బార్‌ను తాకి బయటకు వెళ్లింది. అయితే సొంత ప్రేక్షకుల మద్దతుతో ఆడిన కెనడా 78వ నిమిషంలో సమీకరణ గోల్ సాధించింది. మ్యాచ్‌లోకి కేవలం నిమిషం ముందే సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన కైల్ లారిన్, జోనాథన్ డేవిడ్ ఇచ్చిన పాస్‌ను గోల్‌గా మలిచి స్కోరును 1–1తో సమం చేశాడు. ఆ తర్వాత ఆధిక్యం కోసం ఇరు జట్లు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ మరో గోల్ నమోదు కాలేదు. చివరకు మ్యాచ్ డ్రాగా ముగియడంతో రెండు జట్లు చెరో పాయింట్‌తో సరిపెట్టుకున్నాయి. గతంలో రెండు ప్రపంచకప్‌ల్లో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన కెనడా, ఈసారి తొలి పాయింట్‌ను సొంతం చేసుకోవడం విశేషంగా నిలిచింది.

# హై ఓల్టేజ్ పోరుకు రంగం సిద్ధం

- మహిళల టీ20 ప్రపంచకప్‌లో నేడు భారత్–పాకిస్థాన్ సమరం • బ్యాటింగ్‌లో పటిష్ఠంగా ఉన్న హర్మన్‌ప్రీత్ సేన.. విజయంపై ధీమా

**బర్మింగ్‌హామ్:** మహిళల టీ20 ప్రపంచకప్–2026లో అత్యంత ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు ఆదివారం ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తలపడనున్నాయి. రాజకీయ కారణాల వల్ల ద్వైపాక్షిక సిరీస్‌లు నిలిచిపోవడంతో, ఇరు జట్లు ఐసీసీ, ఏసీసీ టోర్నీల్లో మాత్రమే ఎదురెదురుగా నిలుస్తుండటంతో ఈ మ్యాచ్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకుని ఉత్సాహంలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు అదే జోరును టీ20 ప్రపంచకప్‌లోనూ కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు వరుస పరాజయాలతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన పాకిస్థాన్ జట్టు శుభారంభం కోసం పోరాడనుంది.

### బ్యాటింగ్‌లో భారత్ బలం

టీమిండియా బ్యాటింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తోంది. స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్‌లతో టాప్, మిడిల్ ఆర్డర్ బలంగా ఉంది. ఫినిషర్‌గా భారతి ఫుల్మాలి కూడా జట్టుకు అదనపు బలంగా నిలుస్తోంది. టోర్నీకి ముందు జరిగిన వార్మప్ మ్యాచ్‌ల్లో ఆమె ఆకట్టుకుంది. అనుభవజ్ఞురాలు దీప్తి శర్మ ఆల్‌రౌండ్ ప్రతిభతో జట్టుకు కీలకంగా మారనుంది. బ్యాటింగ్‌లో బలంగా ఉన్నప్పటికీ బౌలింగ్ విభాగంలో భారత్‌కు కొన్ని ఆందోళనలు ఉన్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌తో పాటు వార్మప్ మ్యాచ్‌ల్లో బౌలర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. అయితే ప్రధాన టోర్నీలో తమ బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేస్తారనే నమ్మకాన్ని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యక్తం చేసింది. ఇదిలాఉంటే శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, శ్రీచరణితో పాటు దీప్తి శర్మ రూపంలో భారత్‌కు బలమైన స్పిన్ దళం ఉంది. వీరు అనుకూలిస్తే ప్రత్యర్థి బ్యాటర్లకు కష్టాలు తప్పవు. పేస్ విభాగంలో రేణుకా సింగ్ ఠాకూర్‌తో పాటు నందిని శర్మ, అరుంధతి రెడ్డి జట్టుకు సేవలందించనున్నారు. మరోవైపు యువ ఆటగాళ్లు భారతి ఫుల్మాలి, నందిని శర్మ, శ్రీచరణి, క్రాంతి గౌడ్‌లు తొలిసారిగా టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలో బరిలోకి దిగుతున్నారు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో మంచి ప్రదర్శన చేసిన ఈ యువ ఆటగాళ్లు ప్రపంచకప్ ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరంగా మారింది.




### ఫామ్‌లో లేని పాకిస్థాన్

పాకిస్థాన్ మహిళల జట్టు ఇటీవల వరుస పరాజయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఐర్లాండ్‌లో జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని ఆ జట్టు, అనంతరం జరిగిన రెండు వార్మప్ మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలైంది. ఓపెనర్లు మునీబా అలీ, గుల్ ఫిరోజా, కెప్టెన్ ఫాతిమా సనా మినహా మిగిలిన ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. బౌలింగ్‌లో డయానా బేగ్, నష్రా సంధు, రమీన్ షమీ, సాదియా ఇక్బాల్ వంటి బౌలర్లు ఉన్నప్పటికీ ప్రభావం చూపడంలో విఫలమవుతున్నారు.

### భారత్‌దే పైచేయి

మహిళల టీ20 క్రికెట్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటి వరకు 19 సార్లు తలపడ్డాయి. ఇందులో భారత్ 16 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, పాకిస్థాన్ మూడు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలుపొందింది. ఇరు జట్ల మధ్య చివరిసారిగా మహిళల ఆసియా కప్–2024లో తలపడ్డారు. ఈ మ్యాచ్‌లోనూ టీమిండియాదే పైచేయిగా కనిపిస్తోంది.



# మళ్లీ పసిడి పరుగులు

- 2027 నాటికి ఔన్స్ ధర 6,300 డాలర్లకు చేరే అవకాశం
- కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లతో బంగారానికి మరింత మద్దతు

**న్యూఢిల్లీ:** ఇటీవల కొన్ని రోజుల పాటు తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మళ్లీ పెరుగుదల బాట పట్టాయి. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక, భౌగోళిక అనిశ్చితుల నేపథ్యంలో రానున్న రెండేళ్లలో పసిడి ధరలు కొత్త రికార్డులను నమోదు చేసే అవకాశముందని జేపీ మోర్గాన్ గ్లోబల్ రీసెర్చ్ తాజా నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం, 2026 నాల్గవ త్రైమాసికం నాటికి బంగారం సగటు ధర ఔన్స్‌కు 6,000 డాలర్లకు చేరుకోనుండగా, 2027 చివరి నాటికి 6,300 డాలర్ల స్థాయిని తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇటీవల ధరల్లో ఒడిదుడుకులు కనిపించినప్పటికీ, దీర్ఘకాలికంగా బంగారం బలమైన ధోరణినే కొనసాగిస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రస్తుతం పెట్టుబడిదారుల ఆసక్తి కొంత తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ, ప్రపంచ ఆర్థిక మందగమనంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధానాలపై నెలకొన్న అనిశ్చితి, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు వంటి అంశాలు బంగారానికి 'సేఫ్ హెవెన్' డిమాండ్‌ను కొనసాగిస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇక బంగారం ధరల ర్యాలీకి కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు కీలక బలంగా మారుతున్నాయని జేపీ మోర్గాన్ పేర్కొంది. ముఖ్యంగా చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ విదేశీ మారక నిల్వలను డాలర్‌పై ఆధారపడకుండా వైవిధ్యపరచేందుకు బంగారం నిల్వలను పెంచుతున్నాయని తెలిపింది. ఈ ధోరణి వచ్చే ఏడాదిలోనూ కొనసాగనున్నందున, పసిడి ధరలకు మరింత మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల మధ్య, భద్రమైన పెట్టుబడి సాధనంగా బంగారం ఆకర్షణ కొనసాగుతుండటంతో రానున్న కాలంలో ధరలు మరింత బలపడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# ఏఐ మార్పుల్లో తప్పిదాలు

- అంగీకరించిన మెటా అధినేత జుకర్‌బర్గ్ • ఈ ఏడాది ఉద్యోగ కోతలు ఉండబోవని హామీ




**న్యూయార్క్:** కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సంస్థగా రూపాంతరం చెందుతున్న క్రమంలో కొన్ని వ్యూహాత్మక, నిర్వహణపరమైన తప్పిదాలు చోటుచేసుకున్నాయని మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ అంగీకరించారు. వేగంగా మారుతున్న ఏఐ ప్రపంచంలో ఇలాంటి సవాళ్లు సహజమేనని పేర్కొంటూ ఉద్యోగులకు పంపిన అంతర్గత సందేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ''సంస్థలో జరుగుతున్న విస్తృత మార్పుల సంక్లిష్టత కారణంగా కొన్ని పొరపాట్లు జరిగాయి. భవిష్యత్తులో కూడా కొన్ని తప్పిదాలు జరిగే అవకాశం ఉంది'' అని జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మెటా తన వ్యాపార వ్యూహాన్ని పూర్తిగా ఏఐ చుట్టూ పునర్వ్యవస్థీకరిస్తోందని, ఇందుకోసం డేటా సెంటర్లు, ఏఐ మౌలిక సదుపాయాలు, సూపర్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులపై వందల బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. ఈ క్రమంలో సంస్థలో విస్తృత స్థాయి పునర్నిర్మాణం చేపట్టిన మెటా, మే నెలలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 10శాతం మంది ఉద్యోగులను తొలగించింది. మరో 7,000 మంది ఉద్యోగులను ఏఐ సంబంధిత విభాగాలకు బదిలీ చేసింది. ఈ పరిణామాలతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా జుకర్‌బర్గ్ కీలక హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ఏడాది సంస్థవ్యాప్తంగా మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగాల కోతలు అమలు చేసే యోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో అతిగా హామీలు ఇవ్వలేనప్పటికీ, సంస్థాగత స్థిరత్వాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఏఐ మోడళ్ల అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలకు బదిలీ చేసిన ఉద్యోగులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు మెటా కృషి చేస్తోందని జుకర్‌బర్గ్ వెల్లడించారు. అవసరమైతే కొన్ని విభాగాల్లో సిబ్బంది సంఖ్యను పునర్వ్యవస్థీకరించి, ఉద్యోగులను ఇతర బృందాలకు మార్చే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే సంస్థ లక్ష్యమని చెప్పారు.

### వచ్చే నెలలో టీమ్ ఈవెంట్లు

ఇదిలా ఉండగా, ఏఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణపై సంస్థలో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన ఏఐ విభాగాల్లో పని తీరు, బాధ్యతల విషయంలో కొందరు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు జూలైలో భారీ స్థాయిలో ఏఐ హ్యాకథాన్‌లు, టీమ్ ఈవెంట్లు నిర్వహించేందుకు మెటా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఏఐ రంగంలో పోటీదారుల కంటే ముందంజలో నిలవాలన్న లక్ష్యంతో మెటా దూసుకెళ్తున్నప్పటికీ, ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, సంస్థాగత మార్పులను సమతుల్యం చేయడం కంపెనీ ముందున్న అతిపెద్ద సవాలుగా మారిందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.





## పవన్ – సురేందర్‌రెడ్డి మూవీపై సందిగ్ధత!

ఏపీ ఉప ముఖ్యమంత్రిగా రాజకీయ బాధ్యతలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, మరోవైపు తన పెండింగ్ సినిమా ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇటీవల విడుదలైన 'ఓజీ' ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్ వస్తుందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. మేకర్స్ చేసిన కొన్ని పోస్టులు కూడా 'ఓజీ–2'పై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే 'ఓజీ–2' కంటే ముందే దర్శకుడు సురేందర్ రెడ్డితో పవన్ కళ్యాణ్ ఓ సినిమా చేయనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పటికే సురేందర్ రెడ్డి పవన్‌కు ఓ కథను వినిపించగా, కథలో కొన్ని మార్పులు సూచించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరిగింది. పవన్ ఇమేజ్‌కు, అభిమానుల అంచనాలకు అనుగుణంగా స్క్రిప్ట్‌ను మరింత మెరుగుపరిచే పనిలో దర్శకుడు నిమగ్నమైనట్లు సమాచారం. 'ఏజెంట్' సినిమా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో, తదుపరి ప్రాజెక్ట్ విషయంలో సురేందర్ రెడ్డి మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. పవన్‌తో చేసే సినిమా కోసం పక్కా స్క్రిప్ట్ సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఆయన కసరత్తులు కొనసాగిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడంతో, ఈ సినిమా నిలిచిపోయిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ, చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. దీంతో పవన్ కళ్యాణ్–సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో సినిమా ఉంటుందా లేదా అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ విషయంపై అధికారిక ప్రకటన వస్తేనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# 'కాంచన-4'లో నయన్ భయపెట్టేనా?



లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రస్తుతం దక్షిణాది, బాలీవుడ్ చిత్రాల్లో వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. 'టాక్సిక్', 'మూక్కుత్తి అమ్మన్–2' వంటి చిత్రాలతో పాటు మరికొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో నటిస్తున్న ఆమెకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. హారర్ కామెడీ చిత్రాల అభిమానులను ఆకట్టుకున్న 'ముని' ఫ్రాంచైజీలో భాగంగా రాఘవ లారెన్స్ హీరోగా తెరకెక్కనున్న 'కాంచన–4' చిత్రంలో నయనతార కీలక పాత్ర పోషించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సినిమాలో ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. కథతో పాటు పాత్రకు ఉన్న ప్రాధాన్యం నచ్చడంతో నయనతార కూడా సానుకూలంగా స్పందించినట్లు టాక్. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాఘవ లారెన్స్ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో ఇప్పటికే పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే కోవై సరళ, దేవదర్శిని, శ్రీమాన్, రెడిన్ కింగ్స్లీ వంటి ప్రముఖ నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. 'కాంచన' సిరీస్‌కు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ దృష్ట్యా, నయనతార కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమైతే సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో తెలుసుకోవాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## పదో ఎడిషన్‌కు బిగ్‌బాస్ రెడీ




తెలుగు బుల్లితెర ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ రియాలిటీ షో 'బిగ్‌బాస్' మరో కొత్త సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విజయవంతంగా తొమ్మిది సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు పదో ఎడిషన్‌కు సిద్ధమవుతోంది. తాజాగా విడుదలైన ప్రోమోతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జున హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. ఈసారి కూడా సామాన్యులకు బిగ్‌బాస్ హౌస్‌లో అడుగుపెట్టే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. గత సీజన్‌లో నిర్వహించినట్లుగానే 'అగ్నిపరీక్ష' పేరుతో ప్రత్యేక ఆడిషన్లు చేపడుతున్నారు. ఆడిషన్ల కోసం జూన్ 12 నుంచి జూన్ 20 వరకు వీడియోలు పంపవచ్చని నాగార్జున వెల్లడించారు. పాల్గొనాలనుకునే వారు తమ ప్రతిభను ప్రతిబింబించేలా గరిష్ఠంగా మూడు నిమిషాల నిడివి గల వీడియోను సిద్ధం చేసి అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సెలబ్రిటీలతో పాటు సామాన్యులకు కూడా గుర్తింపు తెచ్చిపెట్టిన ఈ షోలో చోటు దక్కించుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఆడిషన్లలో పాల్గొనవచ్చు.



# గ్రీన్ గ్లామర్‌తో దిశా పటాని మెస్మరైజ్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటాని మరోసారి తన స్టైలిష్ లుక్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్‌కు పెట్టింది పేరైన ఈ భామ తాజాగా షేర్ చేసిన ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. వరుణ్ తేజ్ హీరోగా, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లోఫర్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దిశా పటాని, అనంతరం 'ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీ'తో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించింది. ఆ తర్వాత వరుస హిందీ చిత్రాల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంది. ఇటీవల 'కల్కి 2898 AD' చిత్రంలోనూ కీలక పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే దిశా, తరచూ తన ఫొటోషూట్లకు సంబంధించిన చిత్రాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఆకుపచ్చ రంగు స్టైలిష్ డ్రెస్‌లో దిగిన కొన్ని ఫొటోలను ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫొటోల్లో దిశా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ, విభిన్న భంగిమల్లో కెమెరాకు ఫోజులు ఇచ్చింది. ఆమె ఫ్యాషన్ సెన్స్‌తో పాటు ఎలిగెంట్ లుక్ కూడా అభిమానులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్ల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాయి.



# 'ఇద్దరు'లోని సీన్‌కు చిరంజీవే స్ఫూర్తి

**28 ఏళ్ల తర్వాత ఆసక్తికర విషయం వెల్లడించిన సుహాసిని**

మెగాస్టార్ చిరంజీవి స్టైల్, బాడీ లాంగ్వేజ్ ఎంతమందికి స్ఫూర్తిగా నిలిచాయో మరోసారి రుజువైంది. ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన క్లాసిక్ చిత్రం 'ఇద్దరు'లోని ఓ కీలక సన్నివేశానికి చిరంజీవే ప్రేరణగా నిలిచారని నటి సుహాసిని తాజాగా వెల్లడించారు. 1997లో విడుదలైన 'ఇద్దరు' చిత్రంలో మోహన్‌లాల్, ప్రకాశ్‌రాజ్ ప్రధాన పాత్రలు పోషించారు. రాజకీయ నేపథ్యంతో రూపొందిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణను కూడా పొందింది. ముఖ్యంగా సినిమాలో మోహన్‌లాల్ పాత్ర ప్రజాదరణ పొందిన తర్వాత టెర్రస్‌పైకి వచ్చి అభిమానులకు అభివాదం చేసే సన్నివేశం ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. ఈ సన్నివేశం రూపకల్పన వెనుక ఉన్న ఆసక్తికర విషయాన్ని సుహాసిని ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. చిరంజీవి సినిమా 100 రోజుల వేడుక సందర్భంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమానికి తాను, మణిరత్నం హాజరయ్యామని ఆమె తెలిపారు. ఆ సమయంలో స్టేజ్‌పై చిరంజీవి నడిచిన తీరు, ఆయన బాడీ లాంగ్వేజ్ మణిరత్నంను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. 'చిరంజీవి ఎంతో స్టైలిష్‌గా నడుస్తున్నారు. ఈ నడకను నా సినిమాలోని ఓ పాత్రకు ఉపయోగిస్తాను' అని అప్పుడే మణిరత్నం చెప్పారని సుహాసిని గుర్తుచేశారు. అనంతరం 'ఇద్దరు' చిత్రంలో మోహన్‌లాల్ రాజకీయ నాయకుడిగా ఎదిగే క్రమంలో వచ్చే టెర్రస్ సన్నివేశాన్ని అదే స్ఫూర్తితో రూపొందించినట్లు ఆమె వెల్లడించారు. దాదాపు 28 ఏళ్ల తర్వాత ఈ విషయం వెలుగులోకి రావడంతో చిరంజీవి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మణిరత్నం వంటి ప్రముఖ దర్శకుడు కూడా చిరంజీవి స్టైల్‌ను స్ఫూర్తిగా తీసుకోవడం ఆయన ప్రభావానికి నిదర్శనమని సోషల్ మీడియాలో అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. **RNI NO: TELTEL/2023/87657**